జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 308 | హైదరాబాద్, ఆగష్టు 29 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


### రైతు వ్యతిరేకులతో..

# 'జై కిసాన్' నినాదం పలికించాలి

## జాతీయ స్థాయి నేతలతో సీఎం కేసీఆర్ కేసీఆర్ భేటీ

## వ్యవసాయ రంగ సమస్యలు - పరిష్కారాలపై సుదీర్ఘ చర్చ

## వజ్రోత్సవ భారతంలోనూ.. అపరిష్కృత రైతాంగ సమస్యలెన్నో




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యమ పంథాకు పార్లమెంటరీ పంథాను సమన్వయం చేసి జమిలి పోరాటాలు సాగించడం ద్వారా మాత్రమే దేశ వ్యవసాయ, రైతాంగ సమస్యలకు పరిష్కారం సాధ్యమని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించిన జమిలి పంథానే దేశ రైతాంగ సమస్యల పరిష్కారానికి అనుసరించడం ద్వారానే గమ్యాన్ని చేరుకోగలమని స్పష్టం చేశారు. జాతీయ స్థాయి రైతు నేతలతో ప్రగతి భవన్‌లో భేటీ ముగిసింది. ఈ సందర్భంగా సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు తీర్మానం చేశాయి. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యతిరేకులతో నాడు 'జై తెలంగాణ' నినాదాన్ని అనిపించినట్టే.. నేడు రైతు వ్యతిరేకులతో 'జై కిసాన్' నినాదాన్ని పలికించాలన్నారు. ఆ దిశగా దేశంలోని రైతు నేతలంతా ఐక్య సంఘటన కట్టి, ప్రతినబూనాల్సిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ దేశ రైతుకు వ్యవసాయం ఒక జీవన విధానం అని, రైతు బాగుంటేనే వ్యవసాయం బాగుంటదని, వ్యవసాయం బాగుంటేనే సమాజం బాగు పడతదని సీఎం అన్నారు. ఈ దేశంలో రైతు మర్యాదను నిలబెట్టి, ఆత్మ గౌరవం కాపాడేందుకు కలిసి పనిచేద్దామని.. జాతీయ రైతు నేతలకు సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

**వజ్రోత్సవ భారతంలోనూ.. అపరిష్కృత రైతాంగ సమస్యలెన్నో**

దేశంలో దశాబ్దాల కాలం నుంచి రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలకు వజ్రోత్సవ స్వతంత్ర భారతంలో ఇంకా పరిష్కారాలు దొరకకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాన్నేలుతున్న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక అసంబద్ధ విధానాలను తిప్పికొట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని ఆదివారం నాటి జాతీయ రైతు సంఘాల సమావేశం స్పష్టం చేసింది. దేశ రైతాంగాన్ని గ్రామస్థాయి నుంచి ఐక్యం చేసేందుకు నాయకత్వం వహించాలని సీఎంను సమావేశం ముక్తకంఠంతో కోరుతూ తీర్మానించింది. **(మిగతా 2లో..)**

### తెలంగాణకు మోదీ మంజూరు చేసిన

# మెడికల్ కాలేజీలు సున్నా: కేటీఆర్



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు ఎన్ని మెడికల్ కాలేజీలు మంజూరు చేశారో చెప్పాలంటే.. సున్నా' అంటూ రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యవిద్యలో చరిత్ర లిఖించారని పేర్కొంటూ ట్వీట్ చేశారు. 'తెలంగాణలో 2014కు ముందు 67ఏండ్ల కాలంలో ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు చేస్తే, గత ఎనిమిదేండ్లలో సీఎం కేసీఆర్ కొత్తగా 16 వైద్య కళాశాలలు మంజూరు చేశారు. జిల్లాకు ఒకటి చొప్పున మరో 13 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారు. సంగారెడ్డి, మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తికావొచ్చింది. వనపర్తి, రామగుండం, జగిత్యాలలో వైద్య కళాశాలల నిర్మాణాలు పూర్తయ్యాయి. త్వరలో కొత్తగూడెం మెడికల్ కాలేజీని ప్రారంభిస్తాం' అని ట్వీట్ చేశారు. మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫొటోలను సైతం కేటీఆర్ పోస్ట్ చేశారు.

# రెప్పపాటులో కుప్పకూలిన నోయిడా ట్విన్ టవర్స్..

## అన్ని జాగ్రత్తలతో పేల్చివేసిన అధికారులు



నోయిడా,ప్రజాపాలన ప్రతినిధి: నోయిడాలో ట్విన్ టవర్స్‌ను అధికారులు కూల్చివేశారు. పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని ఆ బహుళ అంతస్తుల భవనాలను కూలగొట్టారు. ముందే అమర్చి ఉంచిన 3,700 కేజీల పేలుడు పదార్థాలను ఒక్కసారిగా పేల్చివేయడంతో 48 అంతస్తుల ఎత్తున్న భవనాలు కేవలం 9 సెకన్లలో పేక మేడలా కూలిపోయాయి.ట్విన్ టవర్స్‌లోని అన్ని అంతస్తులను ఏకకాలంలో పేల్చివేయడంతో శిథిలాలు పక్కకు ఎగిరిపడకుండా భవనాల అడుగు భాగంలోనే ఒకేచోట పోగుపడ్డాయి. పేలుడు సమయంలో దట్టంగా దుమ్ము ధూళి వెలువడింది. భవనాలు నేలమట్టమైన కొన్ని క్షణాల్లోనే పరిసర ప్రాంతాలకు దుమ్ము కప్పేసింది. ఎంతలా అంటే కొన్ని నిమిషాలపాటు కూలిన ట్విన్ టవర్స్ పరిసరాల్లో దుమ్ము ధూళి తప్ప ఏమీ కనిపించలేదు.నోయిడా ట్విన్ టవర్స్‌ను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై కొన్నేండ్లుగా వివాదం కొనసాగింది. చివరకు నిర్మాణ నియమాల ఉల్లంఘన జరిగిందని తేలడంతో ట్విన్ టవర్స్‌ను కూల్చివేశారు. పేల్చివేతకు ముందు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. చుట్టూ 450 మీటర్ల పరిధిలో పరిసరాలను అధికారులు తమ పర్యవేక్షణలోకి తీసుకున్నారు. భారీగా పోలీసులను, సహాయక బృందాలను మోహరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తుతుందేమోనని ముందుజాగ్రత్తగా ఫైరింజన్లు, అంబులెన్స్‌లను సిద్ధం చేశారు. కానీ ఎలాంటి అవసరం లేకుండా అనుకున్న సమయానికి సజావుగా ట్విన్ టవర్స్ కూల్చివేత పూర్తయింది.



## మిస్ ఇంగ్లాండ్ : మేకప్ లేకుండా చరిత్ర సృష్టించింది

అందాల పోటీలు అంటేనే మేకప్పుల తళుకులు, మెరుపులు ఉంటాయి. ఫుల్ మేకప్ ఉంటేనే కిరీటం సొంతం అవుతుందనే భావన చాలా మందిలో ఉంటారు. అయితే వాటన్నింటిని పటాపంచలు చేస్తూ సరికొత్త చరిత్ర సృష్టించింది ఇంగ్లాండ్ కు ఓ మోడల్. ఎలాంటి మేకప్ లేకుండా మిస్ ఇంగ్లాండ్ పోటీల్లో పాల్గొని ఫైనల్ కు చేరింది. లండన్ కు చెందిన మెలిసా రవూఫ్ మిస్ ఇంగ్లాండ్ పోటీల్లో మేకప్ లేకుండా పాల్గొని ఫైనల్ కు చేరింది. అగస్ట్ 22న జరిగిన సెమీ ఫైనల్లో మేకప్ లేకుండా స్టేజీపైకి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. 94ఏళ్ల మిస్ ఇంగ్లాండ్ పోటీల చరిత్రలో ఇలా మేకప్ లేకుండా పాల్గొన్న తొలి మోడల్ గా అరుదైన రికార్డు సాధించింది. యువతులు తమ అందంపట్ల ఎలాంటి ఆత్మనూన్యత భావం లేకుండా ఉండాలనే సందేశం ఇవ్వడానికే మేకప్ లేకుండా పోటీల్లో పాల్గొన్నానని మెలిసా తెలిపింది. నిజమైన అందం సింప్లిసిటీలో ఉందని.. నిత్యం నవ్వుతూ సంతోషంగా ఉంటే వారు తమ ముఖాన్ని కప్పుకోవాల్సిన అవసరం లేదని చెప్పింది.పొలిటికల్ సైన్స్ చదువుతోన్న మెలిస్సా అందాల పోటీలకు సరిపడా ఉండే ప్రమాణాలు తనలో ఉన్నాయని ఎప్పుడు అనుకోలేదని చెప్పింది. మేకప్ లేకుండా ఆమె ఫైనల్ చేరడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# బీజేపీ నాయకులపై హరీష్ రావు ఫైర్



హన్మకొండ, ప్రజాపాలన ప్రతినిధి: హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా అన్ని అబద్ధాలే మాట్లాడారని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. పోరాటాల గడ్డపై నడ్డా అబద్ధాలు చెప్పారని అన్నారు. నడ్డా లాంటి వాళ్ళ మాటలు తెలంగాణ ప్రజలు విశ్వసించరని చెప్పారు. గుజరాత్, మహారాష్ట్రలో ఎందుకు పెన్షన్లు ఇస్తలేరని హరీష్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్లు ఇచ్చి పెద్ద కొడుకుగా ఆదుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర వాటా ఒక్క పైసా కూడా లేదని మంత్రి హరీష్ రావు అన్నారు. వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు 3 నెలల్లో 15 శాతం పూర్తయ్యాయని చెప్పారు. బీబీ నగర్ లో కేంద్రం చేపట్టిన ఎయిమ్స్ ఆస్పత్రి కోసం కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనతో వస్తే.. వరంగల్ ఆస్పత్రికి తీసుకెళ్లి పనులు ఏమేరకు జరిగాయే చూపిస్తానని చెప్పారు. సిద్దిపేట పట్టణంలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు బీజేపీపై మండిపడ్డారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహావిష్కరణ**

సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్ల దారి సుడా పార్కులో నెలకొల్పిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హరీశ్ రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు రమణ, ఫారూఖ్ హుస్సేన్, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల-రాజనర్సు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కేజ్రీవాల్‌కు త్వరలోనే కోర్టు నోటీసులు: అసోం సీఎం




గువాహటి: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేజ్రీవాల్‌ను తాను అసోంకు ఆహ్వానించాలని ఆయన కోరుకుంటున్నారని, ఇప్పటికే తాను ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అసోంకు ఆహ్వానించానని, ఆయనకు కోర్టు నోటీసులు వచ్చాయని, కేజ్రీవాల్ కూడా అసోంకు రావాలనుకుంటే రావచ్చని హిమాంత వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా అభివృద్ధి విషయంలో అసోంను ఢిల్లీతో పోల్చి మాట్లాడటంపై కూడా అసోం సీఎం స్పందించారు. ఢిల్లీ మొగలుల కాలం నుంచి దేశ రాజధానిగా ఉన్నదని గుర్తుచేశారు. ఢిల్లీ అభివృద్ధిని గువాహటి, షిల్లాంగ్‌లతో పోల్చడానికి బదులుగా న్యూయార్క్, టోక్యోలతో పోల్చితే బాగుంటుందని సూచించారు.అసోంకు ఢిల్లీలో ఉన్నన్ని వనరులు అందుబాటులో లేవని, అయినా ఢిల్లీ కేవలం 1200 పాఠశాలలు నడుపుతుంటే తాము 40 వేల పాఠశాలలు నడుపుతున్నామని హిమాంత చెప్పారు. భారతీయ జనతాపార్టీ తమ పార్టీకి చెందిన ఒక్కొక్క ఎమ్మెల్యేకు రూ.20 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపణలు చేస్తున్న సమయంలో అసోం సీఎం పొంతన లేని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




## వైఎస్ఆర్ టీపీ జీహెచ్ఎంసీ మహిళా కో ఆర్డినేటర్ గా కల్పన గాయత్రి



మేడిపల్లి, ఆగస్టు28 (ప్రజాపాలన ప్రతినిధి) : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కో ఆర్డినేటర్ గా ఉప్పల్ హైకోర్టు కాలనీకి చెందిన కల్పన గాయత్రి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల జీహెచ్ఎంసీ మహిళా కో ఆర్డినేటర్గా కల్పన గాయత్రీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కల్పన గాయత్రి మాట్లాడుతూ పార్టీ నాయకులందరినీ కలుపుకపోతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని జీహెచ్ఎంసీ పరిధిలో బలోపేతం చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు పార్టీ అధినేత్రి షర్మిలను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లారీని కారు ఢీకొనడంతో త్రుటిలో తప్పిన ప్రమాదం

**రోడ్డుకు అడ్డంగా నిలిపిన సుబాబుల్ లారీల వల్ల ఈ ప్రమాదం**




బోనకల్, ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ సమీపంలో హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద కారు లారీని ఢీకొనడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా నుండి బోనకల్ మీదుగా ఖమ్మం వెళుతున్న కారు రావినూతల గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనదారుడు హెచ్ పీ పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకుని రోడ్డుపై వస్తుండగా పెట్రోల్ బంకు కు ఎదురుగా వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా వరుసగా నిలిపి ఉన్న సుబాబుల్ లారీలు అటు నుండి వస్తున్న వాహనాలు కనబడకుండా నిలపడంతో పెట్రోల్ బంకు నుండి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా రోడ్డుపై రాగా వైరా నుండి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదే వైరా నుండి వస్తున్న లారీ ముందు చక్రంలో కారు ఇరుక్కుపోయి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అవ్వగా కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. రోడ్డుకు అడ్డంగా నిలిపిన లారీల వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు ప్రమాదం నుండి బయటపడి ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా లారీలు నిలవకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## సీనియర్ పాత్రికేయుడు 'తేనె' ను పరామర్శించిన తమ్మినేని



బోనకల్, ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి: సీనియర్ పాత్రికేయుడు మండల నవ తెలంగాణ విలేకరి తేనె వెంకటేశ్వర్లు ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం పరామర్శించారు. మండల పరిధిలోనే చిరునోముల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తేనే వెంకటేశ్వర్లు కి ఇటీవల గుండెకు సంబంధించిన వైద్య చికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలిసిన తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తో కలిసి తన స్వగ్రామం చిరు నోముల వెళ్లి తేనె వెంకటేశ్వర్లని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకొని తిరిగి తన విధులను యధావిధిగా నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తెల్ల బోయిన రామారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సిపిఎం చింతకాని మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం చిరునోమల శాఖ కార్యదర్శి నిమ్మల రామారావు, మాజీ ఎంపీటీసీ నిమ్మ తోట ఖానా, మాజీ ఉపసర్పంచ్ నీలకంఠం రాము, సిపిఎం చిరునోముల మాజీ శాఖ కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు వేమ రామయ్య, ముంగి వెంకన్న, నిమ్మ తోట లక్ష్మయ్య, గోళ్ల కోటేశ్వరరావు, మర్రి రామారావు, పరిస పుల్లయ్య, అల్లిక రంగయ్య, రేగళ్ల శ్రీనివాసరావు, రేగళ్ల చిన్ని, సావిటి వెంకన్న, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గరపాకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## డిపిఆర్ఓ ను పరామర్శించిన పాత్రికేయులు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు28 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ) కృష్ణమూర్తి మాతృమూర్తి పెద్దకర్మ (12వ రోజు) కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆయన నివాసం మంచిర్యాలలో కేబీ ఆసిఫాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ సంఘం నాయకులతో కలిసి డీపీఆర్ఓ కృష్ణమూర్తిని మంచిర్యాల్ కు వెళ్లి పరామర్శించారు. డిపిఆర్ఓ ను కలిసిన వారిలో పాత్రికేయులు ప్రకాష్ గౌడ్, సురేష్ చారి, దేవునూరి రమేష్, జాడే రాందాస్, నవీన్, తదితరులు ఉన్నారు.

## గణేశ నవరాత్రులు సాహిత్యానికి నిలయం

**పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు**
**యువ భారత్ చైర్మన్- వైద్య ప్రవీణ్**



ఖైరతాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: గణేష్ నవరాత్రులును పురస్కరించుకొని యువ భారత్ %ď% భారత్ టీవీ ఆధ్వర్యంలో యారోన్ స్టూడియోస్ లో గణపతి నమః ప్రత్యేక గీతం రూపకల్పనా చేశారు. యువ భారత్ చైర్మన్ వైద్య ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రాదాయులు కొనసాగించడానికి సాహిత్యం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని అన్నారు. భారత దేశ సంస్కృతి సంప్రదాయలలో సాహిత్యం ఇమిడి వుంది అన్నారు. భాగ్యం నగరం లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటాం. యువత సాహిత్యం లో రాణించాలని అన్నారు. ప్రస్తుత సమాజం లో సాహిత్యం వైపు యువత దృష్టి సారించి దేశ సంప్రదాయంను రేపటి తరానికి అందించాలని అన్నారు. గీత రచయతలు బొల్లి కొండా సంపత్ , రవితేజ గార, స్టూడియో ఇంచార్జ్ పవన్ సాయి మ్యూజిక్ డైరెక్టర్ శుభాష్ ఆనంద్ , పాడుతీయగా ఫేమ్ ప్రణీత, మాస్ ఫేమ్ శృతి కీర్తి కిరణ్, నాధస్వరం మల్లికార్జున్ బృందం కు అభినందనలు తెలియజేశారు.

# రైతు వ్యతిరేకులతో.. 'జై కిసాన్' నినాదం పలికించాలి

**(మొదటి పేజీ తరువాయి)**
ఆదివారం నాడు జాతీయ సంఘాల నేతలతో ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన రెండో రోజు సమావేశం జరిగింది. జాతీయ స్థాయిలో రైతుల ఐక్య వేదిక ఏర్పాటు చేయాలని శనివారం నాటి తీర్మానాన్ని అనుసరించి చర్చ కొనసాగింది. త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి, విధి విధానాలను పొందించాలని సమావేశం తీర్మానించింది.

**వ్యవసాయ రంగ సమస్యలు – పరిష్కారాలపై సుదీర్ఘ చర్చ**

ఈ సందర్భంగా సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాల వల్ల భవిష్యత్ దేశీయ వ్యవసాయ రంగం కునారిల్లిపోనున్న ప్రమాదకర పరిస్థితుల్లో ఈ సమస్యలకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలు రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్వాతంత్ర్య కాలం నుంచి నేటి వరకూ దేశంలో జరిగిన రైతాంగ పోరాటాలను, అందుకు నాయకత్వం వహించిన నేతలు, వారు అవలంభించిన విధానాలు, పోరాట రూపాలను చర్చించారు. నాటి వ్యవసాయ పరిస్థితులకు, మారిన నేటి పరిస్థితులకు అవలంభించాల్సిన ఉద్యమ కార్యాచరణ విధి విధానాలను, పోరాట రూపాల బ్లూ ప్రింట్ తయారు చేసి దేశ రైతాంగాన్ని సంఘటితం చేసే దిశగా చర్యలు ప్రారంభించాలని, అందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని సిద్ధం చేయాలని, సీఎం కేసీఆర్‌ను కోరుతూ సమావేశంలో సీనియర్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**జట్టు కట్టి, వట్టు వడితే.. సాధించలేనిది ఏమీ లేదు..**

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'వ్యవసాయం ఈ దేశ ప్రజల జీవన విధానమని, వ్యవసాయాన్ని ఈ దేశం నుంచి ఎవరూ వేరు చేయలేరు. రైతన్నలో శక్తి గొప్ప శక్తి దాగి ఉంటది. దాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉన్నది. మన సమస్యలకు పరిష్కారాన్ని మనమే అన్వేషించాలి. జట్టు కట్టి వట్టు వడితే సాధించలేనిది ఏమీ లేదని నేను స్వయంగా ప్రారంభించిన తెలంగాణ ఉద్యమం, లక్ష్యాన్ని సాధించి రుజువు చేసింది. నాకంటే ముందు తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. కాని, నిర్దిష్ట పరిస్థితులకు అనుసరించాల్సిన నిర్ధిష్ట కార్యాచరణ కొరవడడం ఆనాడు లక్ష్యం నెరవేరలేదు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించడానికి ముందు పలు రంగాలకు చెందిన మేధావులతో కొన్ని వేల గంటల మేధోమధనం చేసిన. తెలంగాణ పోరాటాలు విఫలం చెందడానికి కారణాలను అన్వేషించిన. ఆఖరి పోరాటం ఆగం కాకూడదనే దృఢ సంకల్పంతో, మొహమాటాలకు, బేషజాలకు తావు లేకుండా అటు రాజకీయ పంథాకు, ఇటు ఉద్యమ పంథాను సమన్వయం చేసుకుంటూ జమిలి పోరాటాలతో ముందుకు సాగాలనే తుది నిర్ణయం తీసుకోవడం ద్వారా గమ్యాన్ని ముద్దాడినం' అని సీఎం కేసీఆర్ అన్నారు.

**శాంతియుత వంథాలో పార్లమెంటరీ పోరాటం చేద్దాం..**

'ఆనాడు తెలంగాణ ప్రజలను ఇంటింటికీ ఒక యువకుడిని పంపమని అడిగిన. ఓటు వేయడం ద్వారా తమ శక్తిని చాటే పార్లమెంటరీ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన. వివిధ ఉద్యమ రూపాల ద్వారా ప్రజలను చైతన్య పరిచినం. ఓటు అనే ఆయుధాన్ని ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపంగా మార్చి లక్ష్యాన్ని చేరుకోగలిగాం. రాజకీయాలతో అయితదా? అని నన్ను అడిగిండ్రు. కానీ, వారి అనుమానాలను పటా పంచలు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును నిజం చేసి చూపించిన' అని సీఎం అన్నారు. రాజకీయ నిర్ణయాల ద్వారానే ప్రజా జీవితాలు ప్రభావితమవుతాయని సీఎం కేసీఆర్ అన్నారు. అందుకు అసెంబ్లీలు, పార్లమెంటులే వేదికలన్నారు. కేవలం ఉద్యమాలు, ఆందోళనల పేరుతో చట్టసభలకు దూరంగా జరిగే పోరాటాలు సఫలీకృతం అయిన చరిత్ర స్వతంత్ర భారతంలో కనిపించదన్నారు. రాజకీయాలు చేయడం అంటే నామోషీ అని భావించడం తప్పు అని సీఎం కేసీఆర్ అన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతులు చట్టసభల్లోకి ఎందుకు వెళ్లకూడదు? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు.

**రాజకీయాల్లో రైతు నేతలు భాగస్వాములు కావాలి..**

రాజకీయాలంటే అయోమయం అవసరం లేదు. మొహమాటాల నుంచి రైతు నేతలు బయటపడి రాజకీయాలనే పవిత్ర యజ్ఞంలో భాగస్వాములై, దేశ రైతాంగ సమస్యల పరిష్కారానికి పాటువడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆయా సందర్భాలను బట్టి, నిర్ధిష్ట పరిస్థితులకు నిర్ధిష్ట కార్యాచరణను అనుసరిస్తూ, అవసరమైన చోట ఉద్యమ పంథాను కూడా కొనసాగిస్తూ సాగే, ప్రజాస్వామిక పార్లమెంటరీ వంథా ద్వారా మాత్రమే ప్రజాస్వామిక దేశాల్లో ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర సాధనే నిదర్శనమని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. 'ఎక్కడ ఆందోళన అవసరమైతదో అక్కడ ఆందోళన చేద్దాం ఎక్కడ రాజకీయాలు అవసరమైతయో అక్కడ రాజకీయాలు చేద్దాం. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. మన శక్తిని మనం గుర్తించడంలో వెనుకబడి ఉన్నాం. రాజకీయాల్లో ఉండటం అపవిత్రం అనుకోవడం సరికాదు' అని సీఎం కేసీఆర్ అన్నారు.

**జాతీయస్థాయిలో ఐక్య సంఘటనను నిర్మిద్దాం..**

'ఈ సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులందరూ మీ మీ ప్రాంతాలకు చేరుకొని, మనం తీసుకున్న నిర్ణయాలను, అంశాలను మీ సంఘాల నేతలు, రైతులతో చర్చించండి. వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకోండి. మరికొద్ది రోజుల్లో మరోసారి సమావేశమవుదాం. జాతీయస్థాయిలో ఐక్య సంఘటనను నిర్మిద్దాం. దేశవ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరుకునేలా రైతుల ఐక్యత చాటుదాం. దేశం నలుమూలల నుంచి రైతుల డిమాండ్లను విందాం. జాతీయస్థాయిలో వ్యవసాయ రంగానికి చెందిన శాస్త్రవేత్తలను, ఆర్థికవేత్తలను, పలు రంగాలకు చెందిన మేధావులను, జర్నలిస్టులను పిలిచి, వారందరితో లోతైన చర్చలు, విశ్లేషణలు చేద్దాం. ఆ సమావేశంలో దేశ రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని సమస్యల నుంచి కాపాడుకునేందుకు అనుసరించాల్సిన విధి విధానాలను, కార్యాచరణ బ్లూ ప్రింట్ ను సిద్ధం చేసుకుందాం. రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామస్థాయిలో ఫెడరల్ స్ఫూర్తితో సంఘ నిర్మాణాలు చేద్దాం. రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిద్దాం. తెలంగాణ సాధన కోసం సాగిన భావజాల వ్యాప్తిలాగా, రైతుల సమస్యల పరిష్కార సాధన కోసం కావాల్సిన భావజాలాన్ని దేశంలోని అన్ని గ్రామాల్లో వ్యాప్తి చేద్దాం.. అని సీఎం కేసీఆర్ అన్నారు.

**'అవ్వల్ దర్జా కిసాన్' లను తయారు చేద్దాం..**

'నేను స్వయానా ఒక రైతును. రైతు కష్టాలు నాకు తెలుసు. వాటిని పరిష్కరించం ఎట్లనో కూడా తెలుసు. ఢిల్లీ, హైదరాబాద్ సహా, ఉత్తర, దక్షిణ భారత దేశాలను అనుసంధానించేందుకు రైతు కార్యాలయాలను ఏర్పాటు చేసుకుందాం. ఒక సామాన్య రైతు కూడా దేశ ప్రధానితో ధీటుగా చర్చించే విధంగా వారిని తీర్చిదిద్దుదాం. రైతాంగం కోసం ఏకరీతి ఎజెండాతో ఒకేసారి పోరాటాన్ని ప్రారంభిద్దాం. దేశ రైతును ఆత్మగౌరవంతో తలెత్తుకొని తిరిగే 'అవ్వల్ దర్జా కిసాన్' గా తయారు చేద్దాం' అని సీఎం కేసీఆర్ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

## ముదిరాజ్‌ల ఐక్యతతోనే భవిష్యత్ కు బాట: జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య



జగిత్యాల, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో లక్షకు పైగా ముదిరాజ్ లు ఉన్నారని ముదిరాజ్ లలో ఐక్యతతోనే భావితరాలకు బాట వేయొచ్చని ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య అన్నారు. ఆదివారం శంకులపల్లిలోని పెద్దమ్మగుడి ఆవరణలో నిర్వహించిన ముదిరాజ్ సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ లు ఐక్యమత్యంతో ఉండి పోరాటం చేస్తేనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని అన్నారు. జిల్లాలో ఒకే సంఘంగా ఉండి పోరాటం చేస్తే లాభం ఉంటుందని అన్నారు. అలా కాకుండా కొందరు స్వార్ ము కోసం కొత్త కొత్త సంఘాలను పెట్టి మనలోని ఐక్యత దెబ్బతింటుందని అన్నారు. మన పోరాటాల ఫలితంగా బీసీ డి లో ఉన్న మన కులాన్ని బీసీ ఏ కు మార్చే ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నాయని ఇప్పటికైనా మనలోని ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చేనెల కార్యవర్గ సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని ఆ తదుపరి జగిత్యాలలో భారీ భహిరంగసభ జరుగనుందని అన్నారు. మత్సశాఖ లో నూతన మహిళా సొసైటులు ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పులి నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో భూమి రమణ కుమార్, తిరుపతి, ప్రభాకర్, రవి, రాజేష్, రాజయ్య, శ్రీనివాస్, అశోక్, గంగాధర్, మల్లయ్య తోపాటు ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.

## కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పిఎస్ఆర్



మంచిర్యాల టౌన్, ఆగష్టు 28, ప్రజాపాలన: మంచిర్యాల నియోజకవర్గంలో పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలం కన్నెపల్లిలో ఎం.డి.సాధిక్ హుస్సేన్ రోడ్ ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు,అనారోగ్యంతో మృతి చెందిన కొట్టే బాణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, అనారోగ్యంతో కోలుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్త చుంచు కిషన్ ను పరామర్శించగా, వెల్గనూర్ లో రోడ్ ప్రమాదంలో మృతి చెందిన సిద్ధం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, అనారోగ్యంతో మృతి చెందిన మురుపుటాల గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అనారోగ్యంతో మృతి చెందిన కొంతం రాజవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది, కాసిపేట లో అనారోగ్యంతో కోలుకుంటున్న నల్లేల శంకరమ్మను పరామర్శించి, 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, ఇటివల దుబాయ్ లో కొంపల శ్రీనివాస్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడంతో మాదాపూర్ లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, నాగసముద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన అల్లోల రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, మండల కో-అప్షన్ సభ్యులు లల్లు తండ్రి అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించి, మామిడిపల్లిలో ఆత్మహత్య చేసుకున్న బొమ్మిడీ రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- ఆర్థిక సహాయం అందజేసి, పాత మంచిర్యాలలో అనారోగ్యంతో మృతి చెందిన మేడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్సీ, ఎఐసిసి సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

## కొత్త అకాడమీ బ్లాక్‌ను ప్రారంభించిన క్రియా యూనివర్సిటీ

శ్రీసిటీ: తిరుపతిలోని శ్రీసిటీలో క్రియా యూనివర్సిటీతన కొత్త అకడమిక్ బ్లాక్‌ను ప్రారంభించింది. కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్, గవర్నింగ్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కపిల్ విశ్వనాథన్, ప్రొఫెషనల్ లెర్నింగ్ ప్రో వైస్-ఛాన్సలర్ రామ్‌కుమార్ రామమూర్తి, డాక్టర్ లక్ష్మీ కుమార్, డీన్ తోపాటు క్రియాలోని ఇతర సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కొత్త అకాడమిక్ బ్లాక్‌లో కొత్త లైబ్రరీ, ఫిజిక్స్, బయోసైన్సెస్, కెమిస్ట్రీ కోసం మూడు రీసెర్చ్ ల్యాబ్‌లు ఉన్నాయి. అలాగే, పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లైబ్రరీలో లక్షకు పైగా పుస్తకాలు ఉన్నాయి. చర్చా గదులు, వర్క్ స్టేషన్‌లను కూడా ఏర్పాటు చేశారు. ప్రధానంగా యూనివర్సిటీలోని పరిశోధనా ఫ్యాకల్టీల కోసం దీనిని ఏర్పాటు చేశారు.

## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి :ఉప్పల్ డివిజన్లోని విజయపురి కాలనీ మరియు సౌత్ స్వరూప్ నగర్ కాలనీ లలో ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఆకుల మహేందర్ జన్మదినం సందర్భంగా హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే ఆకుల మహేందర్ ను శాలువతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆకుల మహేందర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బాషాపల్లి నిరంజన్ చారి, అన్న బాలకృష్ణ, రామ్ రెడ్డి, స్థానిక కాలనీలవాసులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి ,గరిక సుధాకర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్ , నాగేశ్వరరావు, మేకల మధుసూదన్ రెడ్డి,చింతల నరసింహారెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, ఈగ సంతోష్,ఈరెల్లి రవీందర్ రెడ్డి, పంగ మహేందర్రెడ్డి, సాయిరాజ్ రెడ్డి, నేమురీ మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి, కృష్ణమాచారి ,శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాలనీల వాసులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఎమ్ సి డైరెక్టర్ కు సన్మానం



జన్నారం, ఆగస్టు 28, ప్రజాపాలన: పురగిరి క్షేత్రియ పెరిక సంఘం జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా రెండవ సారి ఎన్నికైన సందర్భంగా మురిమడుగు గ్రామానికి చెందిన మెంగాని వెంకటేష్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని మండల అధ్యక్షుడు తోట లచ్చన్న అదివారం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గ్రామల నాయకులు కుదిరే వెంకన్న, ఎంబడి సత్యం, కాంద్రపు భూమన్న, అల్లం లచ్చన్న, ముత్యం రాజన్న, పేరం శ్రీనివాస్, మహేందర్, కానిగంటి లక్ష్మణ్ వర్మ, పాల్గొన్నారు.

## తమ జీవనాధారమైన స్థలం ను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వమంటున్న గీతన్నలు



పాలేరు ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లిమండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న బృహత్ ప్రకృతి వనం స్థలం వివాదం తారా స్థాయి కి చేరుతుంది. ఆ ఆ స్థలం లో ఎటువంటి వనం ఏర్పాటు కు స్థలం ను వదులుకోమని గీత కార్మికులు' ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి లో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనక భాగంలో ఈత వనం ను ఆధారం చేసుకుని 110 మంది గీత కార్మికుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కాగా ఆదే స్థలం లో ప్రభుత్వం కొత్తగా బృహత్ ప్రకృతి వనం ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యంత్రాలతో భూమిని చదును చేశారు. దీంతో గీత కార్మికులు నిరసన చేపట్టారు. ఏళ్ల తరబడి గీత వనం ను నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని. మా జీవితాలు నాశనం చేయవద్దని వేడుకుంటున్నారు.. కాగా సోమవారం ప్రకృతి వనం లో మొక్కలు నాటేం దుకు అధికారుల చర్యలు తీసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మొక్కలను నాటనీయమని గీత కార్మికులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గీత కార్మికుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కలవనున్నట్లు తెలిపారు. సోమవారం మొక్కలు నాటకుండా గీత కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి నిరహర దీక్షలకు దిగుతామని సంఘం నాయకులు ప్రకటించారు. ఇటు ప్రక్క గీత కార్మికుల నిరసనలు, అటు ప్రక్క జిల్లా అధికారులు వనం ఏర్పాటు లక్ష్యంతో మండల అధికారులు.

## విత్తన వినాయకుడి ప్రతిమలను పూజించాలి



పాలేరు ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లివినాయక చవితి సందర్భంగా ప్రతీ ఒక్కరూ విత్తన గణపతి ని పూజించాలని టీఆర్ఎస్ యువజన నాయకులు కొమ్మూరి నరేష్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కు సహకరించాలని కోరారు. నేటి మొక్కలే ప్రజలకు నీడ ను ఇస్తాయని పేర్కొన్నారు. ఈ వినాయక చవితి కి విత్తన గణపతి ప్రతిష్టించాలని సూచించారు. నవరాత్రులు పూర్తయ్యక దానిని ఇంటి పెరట్లో పాడు చేసి సంరక్షించాలని కోరారు. చెట్టుగా ఎదిగేందుకు ప్రతీ రోజు పర్యవేక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎత్తయిన విగ్రహం కాదని, మట్టి గణపతి ని పూజిద్దామని అన్నారు. సామాజిక కార్యకర్తలు విత్తన విగ్రహాల గురించి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పర్యావరణం బాగుంటే ప్రజలు ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.

# సాగారులకు కెసిఆర్ హామీ ఇచ్చినది ఏమయింది



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర సాగర సంఘం ఆధ్వర్యంలో 7వ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వని పలు డిమాండ్, లుచేశారు, నానాటికి సాగారుల జీవన విధానం మరింత దిగువకు చేరుతుందని, ఈనేపథ్యంలో కర్ణాటకలో బీసీ-ఏ ఉన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సాగారులకు ఏపీ ప్రభుత్వం సాగర కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినక సాగారులకు ఫెడరేషన్లు రద్దు చేసింది, కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చిన 8 సంవత్సరాలు గడిచిన నేటికి కార్యాచరణ ,ప్రణాళికలేదు, అలాగే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సాగారులను బీసీ-డీ నుంచి ఏ మార్పు కోసం చేసిన అని వార్య కారణల వలన అమలు కాలేదు, ఇతర బీసీ కులాలకు ఉన్న విధంగా చేయూత ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాబోయే రోజుల్లో ఏ రాజకీయ పార్టీ తమకు ప్రాధాన్యత ఇస్తే వారి వెంట ఉంటాం, తక్షణమే ప్రభుత్వం స్పందించలి, అలాగే 60 సంవత్సరం దాటినా ప్రతి సాగారుడికి 10వెయ్యి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికృష్ణ సాగర, కోశాధికారి నలుబల భిక్షపతి సాగర,రాష్ట్ర యువజన అధ్యక్షుడు పెద్ద బుద్ధుల సతీశ్ సాగర, యువజన విభాగం కోశాధికారి సందపట్ల రాము సాగర, రాష్ట్ర సలహా దారులు ఆర్. బి. ఆంజనేయులు, జాతీయ సాగర నాయకులు ఉదయ్ సాగర,రాష్ట్ర సాగర మహిళ అధ్యక్షురాలు పెద్ద బుద్ధులు మహేశ్వరీ సాగర,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్రవంతి సాగర,రాష్ట్ర నాయకులు ప్రేమ్ సాగర,కొండాపూర్ ఆంజనేయు లు సాగర, ప్రచార కార్యదర్శి నేర్లకంటి రవి కుమార్ సాగర, మరన్న సాగర, రాష్ట్ర మహిళ నాయకురాలు స్వప్న సాగర, పద్మ సాగర, రాష్ట్ర యువజన నాయకులు సంగి శెట్టి మధు సాగర, ప్రచార కార్యదర్శి నర్లకంటి నరేందర్ సాగర, కరుణాకర్ సాగర, కార్యవర్గ సభ్యులు మంథాన్ గోడ్ శేఖర్ సాగర, దొర కుంట రాజు సాగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రవి సాగర, కోశాధికారి రామస్వామి సాగర, గ్రేటర్ యువజన అధ్యక్షుడు సీతారాం సాగర, కోశాధికారి మహేశ్ సాగర, జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్, సందుపట్ల లక్ష్మణ్ సాగర,ప్రాణేల్ సాగర తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ యాత్ర ప్రజాసంకల్ప యాత్ర కాదది



కరీంనగర్ ప్రజాతంత్ర ఆగస్టు 28 :బీజేపీ ఎంపి బండి చేస్తున్న యాత్ర ప్రజాసంకల్ప యాత్ర కాదని, అది కేవలం కొన్ని వర్గాల్లో వైశామ్యాలు సృష్టించేదని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామక్రిష్ణారావు విమర్శించారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ చేస్తున్న యాత్ర తెలంగాణాలో కాదని మోది ఉండే డిల్లీ లో చేయాలని జీవీరావు హితవు పలికారు. రెండు సార్లు యాత్ర చేసిన సాదించిందేమిటో ఎంపి బండి సంజయ్ కుమార్ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కోటి ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోడీ ఇచ్చిన హామీ ఎంత మేరకు అమలు చేశారో బండి గుర్తెరుగాలన్నారు.కవిత లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుందంటూ బండి సంజయ్ కుమార్ అవాకులు చెవాకులు పేలిస్తే ఊరుకునేదీ లేదని ఆయన హెచ్చరించారు. అబద్దాల హామీలు చేస్తున్నది బీజేపీ యేనని బండి సంజయ్ గుర్తుపెట్టుకోవాలన్నారు.ఎంతో మంది త్యాగ దనుల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రథసారథి కేసీఆర్ పై బండి ఆరోపనులు చేస్తే ఖబడ్దార్ అని వీవీ ఆర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో వీరితోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి-హరిశంకర్, టిఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినటర్ పొన్నం అనిల్ గౌడ్, సుడా సభ్యులు చీటీ రాజేందర్ రావు, ఉదారపు మారుతి, నేతి రవివర్మ, తోట మధు, వంగర రవి, ఎంపిటిసి ద్యావ మధుసూదన్, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంత్ రావు, గందె కల్పన,ఇఫ్తేకర్, ఒడ్నాల రాజు, చోక్కారపు చంద్రం తదితరులు పాల్గోన్నారు.

## అన్ని దానాల కంటే రక్తదానం మహా గొప్పది: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి అన్ని దానాల కంటే రక్తదానం మహా గొప్పదని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు కొరకు ఆదివారం స్థానిక టివిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారిని అభినందించి వారికి పండ్లు జ్యూస్ అందజేశారు. అనంతరం మధిర సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి అధ్యక్షులు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయటం వల్ల ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగి గాయపడిన వారికి సకాలంలో రక్తం కావలసి ఉంటుందని అటువంటి వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన సామాజిక, సేవా సంస్థలకు సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో 41 మంది సిమ్మర్స్ సభ్యులు పాల్గొని రక్తదానం చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లబోతుల ప్రసాదరావు, జింకల కోటేశ్వరావు, చల్లా సత్యనారాయణ సహాయ కార్యదర్శి మైనీడి పూర్ణచంద్రరావు ప్రచార కార్యదర్శిలు లింగంపల్లి అప్పారావు ధార సుధాకర్ అబ్దుల్ సభీరా, మార్తా శ్రీనివాసరావు, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, ఆదూరి అబ్రహం, గుర్రాల శ్రీనివాస రెడ్డి, కటకం రాంబాబు, కర్లపూడి వాసు, ఊట్కూరి భాస్కరరావు, కొలగాని ప్రసాద్, వేలవేల శ్రీధర్, కుంచం కృష్ణారావు, కోమటీడి శ్రీనివాసరావు, వైవి అప్పారావు, కోన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన మధిర సిమ్మర్స్



మధిర రూరల్ ఆగస్ట్ 28 ప్రజాపాలన ప్రతినిధి నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్విమ్మింగ్ పూల్ లో నిర్వహించిన సిమ్మర్స్ పోటీలలో మధిర సిమ్మర్స్ పలు పతకాలను సాధించారు. పతకాలను సాధించిన సిమ్మర్స్ ను ఆదివారం మధిర అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో తొమ్మిది మంది చిన్నారులు పాల్గొని మూడు బంగారు పథకాలు, నాలుగు రజిత మూడు కాంస్య పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. మొత్తంగా 10 పతకాలు సాధించి మధిర సిమ్మర్స్ మొక్క సత్తాని చాటారని వారు తెలిపారు. పతకాలు సాధించిన జూనియర్ స్విమ్మర్స్ లోమందరపు మనోజ్50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలో బంగారు పథకాన్ని, వంద మీటర్ల ఫ్రీ స్టైల్ వంద మీటర్ల బట్టర్ ఫ్లయి పోటీల్లో రజిత పథకాలను సాధించారు. అదేవిధంగా శ్రీరామోజు సాయి శరత్ చంద్ర వంద మీటర్ల బట్టర్ ఫ్లై పోటీలో బంగారు పతకాన్ని, వంద మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీల్లో రజిత పథకాన్ని సాధించినట్లు వారు తెలిపారు. ఆవుల శాన్వి 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీల్లో రజిత పతకం వంద మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీల్లో రజిత పతకాన్ని, 100 మీటర్ల బట్టర్ ఫ్లై పోటీల్లో కాంస్యం పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. బొడ్డుపల్లి ప్రియాంష యాభై మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలో బంగారు పతకాన్ని బొడ్డుపల్లి శ్రీభద్ర యాభై మీటర్ల బ్యాక్ స్ట్రోక్ రజిత పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. పతకాలు సాధించిన సిమ్మర్స్ ను మధిర సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## బహుజనులు ఏకమయితే సాధ్యం కానిదేదీ లేదని, రానున్నది బహుజనుల రాజ్యం: ప్రజాయుద్ధ నౌక గద్దర్



కరీంనగర్ ప్రజాతంత్ర ఆగస్టు 28 : బహుజనులంతా ఏకమయి రాజ్యాధికారాన్ని సాధించి తీరాలని,ఇందుకు దళిత బహుజనులు సంఘటితం కావాలని ప్రజాయుద్ధ నౌక గద్దర్ పిలుపు నిచ్చారు.కవి,రచయిత,గాయకుడు మచ్చ దేవేందర్ నేతృత్వంలో ఆదివారం సా?నిక రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన బహుజన ధూం..ధాం.. కార్యక్రమంలో గద్దర్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ దనుల పునాదులపై ఏర్పడిన తెలంగాణ లో బహుజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. అనాదిగా అట్టడుగు వర్గాల ప్రజలు అల్లాడుతున్నారన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వజ్రోత్సవాలు జరుపుకుంటున్నప్పటికి పేద,బడుగు బలహీణ వర్గాల ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్నారు.అంతేందుకు సమాజలో ఇంకా కులవివక్ష కొనసాగుతుందన్నారు.కులవివక్ష దూరం అయినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లవుతుందన్నారు.రానున్న రోజులు బహుజనులదేనని రానున్న రోజుల్లో రాజ్యాధికారం సాధించి తీరుతామన్నారు.అంబేద్కర్ రూపోందించిన రాజ్యాంగం ఇంకా పక్కా అమలు కావడం లేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పాలకులు సక్రమంగా అమలు చేసినప్పుడే బలహీణ వర్గాలకు న్యాయం జరుగుద్దాన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన గేయాలు ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గద్దర్ దరించి సూటు బూటు సబికులను దృష్టి అమితంగా ఆకర్శించింది.ఈ కార్యక్రమంలో బహుజన నేతలు మార్వాడి సుదర్శన్,జాకబ్, మాటూరి రత్నం, దాసరి ఉషా,కూరెల్లి స్వప్న గౌడ్,విశ్వం అందే స్వామి,విజయ తదితరులు పాల్గోన్నారు.




జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 29, ఆగష్టు 2022

# అమెరికా రగిల్చిన చిచ్చు

ఉక్రెయిన్ అవసరాలు తీరాలంటే ఐఎంఎఫ్‌ను ఆశ్రయించాల్సిందేనని అమెరికా, ఇ.యు సలహా ఇచ్చాయి. ఐఎంఎఫ్‌తో డీల్ పునరుద్ధరించడమంటే కొరివితో తల గోక్కోవడమే. ఇంధనంపై ప్రభుత్వ సబ్సిడీల్లో పెద్దయెత్తున కోత, భూమితో సహా సహజ వనరుల ప్రైవేటీకరణ వంటి షరతులు రాజకీయంగా చిక్కుల్లో పడేస్తాయి. బాధాకరమైన పొదుపు చర్యలు, వ్యవస్థాగత మార్పులు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నట్లు ఉక్రెయిన్ హామీ ఇస్తే తప్ప ఆ దేశానికి రుణం అందించేది లేదని ఐఎంఎఫ్ కరాఖండితంగా చెప్పింది. ఆ విధంగా అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్ ప్రభుత్వంతో ఐఎంఎఫ్ షరతులను బలవంతంగా అంగీకరింపజేశాయి. ఈ సంస్కరణలను వేగవంతం చేసిన ప్రభుత్వం ఘోరంగా అప్రతిష్ట పాలైంది. సామాజిక రంగంపై ముఖ్యంగా ఆరోగ్యం, గృహనిర్మాణం, ఇతర సామాజిక సేవలపై ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించేసింది. సామాన్యులపై మోయలేని భారాలు వేస్తూ, సంపన్నులకు భారీగా రాయితీలు కల్పించే పన్నుల విధానం, ప్రభుత్వ అధికారులను లంచాలతో మేపి, ఇబ్బడి ముబ్బడిగా కార్పొరేట్లు లాభాలు పోగేసుకోవడం వంటి ధోరణులు పెరిగిపోయాయి. ఉక్రెయిన్ వార్తలు గత కొన్ని మాసాలుగా మన ఫ్రంట్ పేజీలో కొనసాగుతూ వస్తున్నాయి. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపనారంభించారు. ప్రపంచ ఆహార కొరత, చుక్కలనంటుతున్న ఆహార ధరలు, భగ్గుమంటున్న పెట్రో, గ్యాస్ ధరలు, యూరప్‌ను కుదిపేస్తున్న ఇంధన సంక్షోభం, కట్టలు తెంచుకుంటున్న ద్రవ్యోల్బణం ఇలా ప్రతిదానికి ఉక్రెయిన్ యుద్ధమే కారణమంటున్నారు. మన దేశంలో ఆర్థిక పరిస్థితి దిగజారడానికి ఉక్రెయిన్ సంక్షోభమే కారణమని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఇంతకీ ఉక్రెయిన్‌లో ఏం జరుగుతోంది? ఈ సంక్షోభానికి కారకులెవరు? అన్నది మనం తెలుసుకోవాల్సిన అవసరముంది. ఉక్రెయిన్‌లో యుద్ధం మామూలు యుద్ధం కాదు. ఏదో రెండు ఇరుగు పొరుగు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదిది. అమెరికా, నాటో ఇందులో జోక్యం చేసుకున్నాయి. సోవియట్ యూనియన్ పతనం తరువాత నాటోను తూర్పు దిశగా విస్తరించబోమని రష్యాకు ఇచ్చిన హామీని అమెరికా తుంగలో తొక్కింది. వార్సా కూటమిలో భాగస్వాములుగా వున్న తూర్పు యూరప్ దేశాలను, బాల్టిక్ దేశాలను నాటోలోకి తీసుకొచ్చింది. పూర్వ సోవియట్ యూనియన్‌లో భాగమైన ఉక్రెయిన్‌ను కూడా నాటోలో చేర్చుకోడానికి రంగం సిద్ధమైంది. అదే జరిగితే నాటో దళాలు మాస్కోకు 500 కి.మీ దూరంలోని తన సరిహద్దుల దాకా విస్తరించే ప్రమాదముందని, ఇది తన భద్రతకే ముప్పు అని రష్యా గ్రహించింది. అందుకే నాటోలో ఉక్రెయిన్‌ను భాగం చేయరాదని, రష్యన్ సరిహద్దుల్లో ఎలాంటి యుద్ధ క్షిపణులను మోహరించబోనని భద్రతాపరమైన కొన్ని హామీలు ఇవ్వాలని అమెరికా, నాటోలను అది డిమాండ్ చేసింది. ఆ విధమైన హామీలిచ్చేందుకు అమెరికా, నాటో తిరస్కరించాయి. పైగా 2014 ఉక్రెయిన్‌లో కుట్రద్వారా ప్రభుత్వాన్ని కూల్చివేసిన తరువాత పెద్దయెత్తున ఆయుధాలను కుమ్మరించడం, పెద్ద సంఖ్యలో తన సలహాదారులను ఉక్రెయిన్‌లో పెట్టడం, అక్కడి సాయుధ దళాలతో సంయుక్తంగా డ్రిల్లు నిర్వహించడం, క్షిపణి బ్యాటరీలను నెలకొల్పడం, పోలండ్, రుమేనియాల్లో మరిన్ని అమెరికన్– నాటో బలగాలను దించడం, తూర్పు యూరప్, బాల్టిక్ దేశాలకు నాటో దళాలను పంపడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఉక్రెయిన్‌లో ప్రస్తుత యుద్ధానికి దారితీసిన పరిస్థితుల్లో మరో ముఖ్యమైన అంశం మిన్స్క్ ఒప్పందాలను అమెరికా, యూరప్ దేశాలు తుంగలో తొక్కడం. జర్మనీ, ఫ్రాన్స్ పూచీకత్తుదారులుగా 2014, 2015 సంవత్సరాల్లో రెండు మిన్స్క్ ఒప్పందాలు కుదిరాయి. ఆ ఒప్పందాల ప్రకారం ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రాంతానికి ప్రాంతీయ/రాష్ట్ర ప్రతిపత్తికి హామీ ఇవ్వబడింది. ఈ ఒప్పందాలను అమలు చేసేలా ఉక్రెయిన్‌పై ఒత్తిడి తేవడానికి బదులు, వీటిని ఉల్లంఘించి, డాన్ బాస్‌పై దాడులు చేపట్టేలా దానిని అమెరికా, దాని మిత్ర పక్షాలైన జర్మనీ, ఫ్రాన్స్ ప్రోత్సహించాయి. ఈ అంశాలన్నీ చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. అలాంటప్పుడు యుద్ధం వైపు ఎందుకు ఎగదోశాయి. ఇది యుద్ధం కాదు, ప్రత్యేక సైనిక చర్య అని రష్యా చెప్పవచ్చు గాక! ఏదేమైనా ఈ యుద్ధంలో పునర్వ్యవస్థీకరించిన ఉక్రెయిన్ దళాలతో సాగించే పోరులో రష్యా బలహీన పడుతుందని అమెరికా, దాని యూరోపియన్ నాటో భాగస్వాములు భావించాయి. అదీ కాకపోతే పశ్చిమ దేశాల ఆర్థిక ఆంక్షలు విధించడం ద్వారా ఉదా: స్విఫ్ట్ ఇంటర్ బ్యాంకింగ్ సెటిల్మెంట్ సిస్టమ్‌తో రష్యా అనుసంధానాన్ని నిలిపివేయడం, వెస్టరన్ బ్యాంకుల్లోని రష్యన్ విదేశీ మారక నిల్వలను స్వాధీనం చేసుకోవడం, రష్యాపై వివిధ వాణిజ్య ఆంక్షలు విధించడం వంటి వాటి ద్వారా రష్యాను లొంగదీసుకోవచ్చని భావించాయి. అవన్నీ విఫలం కావడంతో ఇప్పుడీ యుద్ధాన్ని సుదీర్ఘంగా కొనసాగేలా చూడాలని అమెరికా, దాని మిత్ర పక్షాలు ఇప్పుడు కోరుకుంటున్నాయి. ఈ యుద్ధం వల్ల ఇప్పటికే చమురు, గ్యాస్, బొగ్గుధరలు భారీగా పెరిగిపోవడంతోపాటు, ప్రపంచ ఆహార కొరత ఏర్పడింది. యుద్ధం సుదీర్ఘంగా సాగితే దాని పర్యవసానాలు ఇంకా తీవ్రంగా ఉండే అవకాశముంది. సోవియట్ యూనియన్ కాలంలో ఉక్రెయిన్ ఒక తిరుగులేని ఆర్థిక శక్తిగా ఉండేది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన అనంతరం పూర్వ సోవియట్ రిపబ్లిక్‌ల ఆర్థిక వ్యవస్థల్లో, జీవన ప్రమాణాల్లో పెద్దయెత్తున కల్లోలం చోటుచేసుకుంది. దీనికి ఉక్రెయిన్ కూడా మినహాయింపేమీ కాదు. యునైటెడ్ సోవియట్ సోషలిస్టు రష్యాలో భాగంగా ఉక్రెయిన్ ఉన్నప్పుడు తలసరి ఉత్పత్తిలో జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ కన్నా మెరుగైన స్థితిలో ఉండేది. ముప్పయ్యేళ్ల తరువాత దాని తలసరి జిడిపి బాగా తగ్గిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి 1990ల నాటితో పోల్చితే 20 శాతం దాకా తగ్గింది. సోవియట్ యూనియన్ పతనం కాగానే తూర్పు యూరప్ దేశాల్లో అమెరికా చేపట్టిన మొట్టమొదటి చర్య ఏమిటంటే వాటిని దుర్మార్గపు పెట్టుబడిదారీ దోపిడీ పంథాలోకి నెట్టడం. ఆ తరువాత కొద్ది కాలానికే ఈ దేశాల మార్కెట్లను సామ్రాజ్యవాద దేశాలకు అనుగుణంగా మార్చడం జరిగింది. ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక సంస్థలను ధ్వంసం చేసి, కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగించేలా చేసింది. ఆయా దేశాల్లోని సుసంపన్నమైన సహజ వనరులను వ్యక్తిగత ఆస్తిగా మార్చి, సామ్రాజ్యవాద దోపిడీకి వీలుగా తలుపులు తెరిచారు. మరో వైపు ఆకలి, నిరుద్యోగం, పేదరికం, వేశ్య వృత్తి, దిగజారిన జీవన ప్రమాణాలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రాజకీయ నాయకత్వానికి సన్నిహితంగా ఉండే కొద్ది మంది కులీనులు రాత్రికి రాత్రి వందల కోట్ల ఆస్తులకు పడగలెత్తారు. ప్రభుత్వ అధీనంలోని వనరులను, ఫ్యాక్టరీలను పబ్లిగ్గా లూటీ చేయడం ద్వారా వీరు కుబేరులుగా మారారు. ఫలితంగా ఉక్రెయిన్ నుంచి 50 లక్షల మంది ఇతర దేశాలకు వలస వెళ్లారు. వీరిలో ఎక్కువ మంది యువతే కావడం గమనార్హం.

# అన్ని పుటకలనూ అక్కున జేర్చుకుందాం!

మా ఇంటి ఎదురుగా ఉండే ఇద్దరు ఆడవాళ్ళను చాలా కాలంగా అక్కా చెల్లెళ్లనుకున్నాను. నిదానంగా తెలిసింది. వారిద్దరూ పెళ్లి చేసుకున్న ఆడవారని. 30 ఏళ్ల సంసార బంధం వారిది. ఇరువైపుల బంధువులు, మిత్రులు అంగీకరించి, ఆదరిస్తున్న బంధం. అలాగే పొరుగున మరో 'గే' జంట కూడా నన్ను ఆకట్టుకుంది. గత పాతికేళ్లుగా వీరు పెళ్లి చేసుకుని హాయిగా వారి వారి పనుల్లో రాణిస్తున్నారు. కాలిఫోర్నియా (లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్, క్వీర్) ఫ్రెండ్లీ రాష్ట్రంగా పేరు పొందింది. శాన్‌ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజెల్స్, ఓక్‌లాండ్, బెర్కెలీ, సాంజో ప్రాంతాల్లో వీరు ఎక్కువమంది ఉన్నారు. వీరికి కార్యశాలలు ఉన్నాయి. ప్రత్యేకంగా బార్లు, రెస్టారెంట్లు, పార్కులు, సమావేశ మందిరాలు ఉన్నాయి. ఏ ఆటంకాలు లేకుండా హాయిగా జీవిస్తున్నారు. ప్రతి సంవత్సరం జూలైలో 'ప్రైడ్ మార్చ్' అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తుంటారు. అమెరికాలో చాలా రాష్ట్రాల్లో వీరి పెళ్ళిళ్లు చట్టబద్ధం. అమెరికాలో తొలి చట్టబద్ధమైన స్వలింగ సంపర్కుల పెళ్లి 1971లో జరిగింది. స్వలింగ సంపర్కులు జేమ్స్ మైఖేల్, రిచర్డ్ జాన్ జాక్ బేకర్ పెళ్ళి చేసుకున్నారు. ఇదంతా గమనించిన నాకు అమెరికా బయలుదేరే ముందు కేరళ రాష్ట్రానికి చెందిన ఆధిలా నసారిన్, ఫాతిమా నూరాల ఉదంతం గుర్తొచ్చింది. వారిరువురూ సౌదీ అరేబియాలో చదువుకుంటూ ఒకరిపట్ల ఒకరు ఆకర్షితులయ్యారు. పెళ్ళి చేసుకున్నారు. 24 ఏళ్ళ ఆ మహిళలిద్దరినీ కేరళకు తిరిగొచ్చిన తర్వాత వారి తల్లిదండ్రులు పెట్టిన చిత్రహింసలు వర్ణనాతీతం. కానీ, వారు గట్టిగా నిలబడి కేరళ హైకోర్టు ద్వారా ఉపశమనం పొందారు. మనుషులు ఆడ మగ గానే



కాదు, రకరకాలుగా పుడుతున్నారు. ప్రకృతిలో పుటకలు ఒకే రకంగా లేవు. పుటకే కొందరికి శాపం కావటం విషాదం. అటూ ఇటూ గాని వారిగా పిలవబడే వీరి బతుకులు అత్యంత దయనీయంగా మారటం దుఃఖభరితం. తరచి చూస్తే ఆడా మగా కాని ఈ మూడవ రకం వ్యక్తులు మనకు ద్వాపరయుగం నుంచే కనిపిస్తారు. మహావీరుడైన అర్జునుడు అజ్ఞాతవాసం పూర్తి చేసుకున్నది బృహన్నల వేషంలోనే. మహావీరుడైన భీష్ముని వధించడానికి అర్జునునికి సహకరించిన శిఖండి ఆ కోవలోని వ్యక్తే. అంతఃపురాలలో రాణుల రక్షణకు వీరిని వినియోగించుకునేవారు. మహాభారతంలోని 'ప్రాతగామి' పాత్ర ఇందుకు ఉదాహరణ. భాగవతంలోని ప్రహ్లాదోపాఖ్యానంలో సృష్టి అంతా ఈశ్వరమయమేనని తెలుపుతూ ప్రహ్లాదుని నోటివెంట వచ్చిన ఈ పద్యం భారతీయ సంస్కృతికి, ఆధ్యాత్మికతకు అద్దం పడుతుంది. కలడంబోధి, కలండు గాలి, గలడాకాశంబునం, గుంభినిం గలడగ్నిన్, దిశలం బగళ్ళ నిశలన్, ఖద్యోత చంద్రాత్మలం గలడోంకారంబున ద్రిమూర్తుల త్రిలింగవ్యక్తులందంతటం గలడీశుండు గలండు తండ్రి, వెదకంగానేల నీయా యెడన్ తాత్పర్యం: 'భగవంతుడు సముద్రములో, గాలిలో, ఆకాశంలో, భూమిలో, అగ్నిలో, దిక్కుల్లో, రాత్రింబవళ్ళలో, సూర్యచంద్రులలో, ఓంకారములో, బ్రహ్మవిష్ణు మహేశ్వరుల్లో, స్త్రీపుంస నపుంసకాదుల్లో, అన్నింటా ఉన్నాడు. ప్రత్యేకించి ఇక్కడ అక్కడ అని వెతికే అవసరము లేదు'. చాణక్యుడి అర్థశాస్త్రంలో, వాత్స్యాయనుడి కామ సూత్రాలలో వీరి ప్రస్తావన ఉంది. ఖజురహో దేవాలయాలలోని శిల్పాలలో స్వలింగ సంపర్కుల బొమ్మలెన్నో వున్నాయి. కావున ఈ రకం వ్యక్తులు అనాదిగా ఉన్నవారేనని తెలుస్తోంది. కానీ మన సమాజం వీరిని తమతో సమానంగా భావించడానికి సిద్ధంగా లేదన్నది వాస్తవం. నా బాల్యంలో మా ఈదర పల్లెలో అటూ ఇటూ గాని వ్యక్తిని 'ఇంద్రోడా' అని ఎగతాళి చేయటం గుర్తుకొస్తున్నది. వారిని ఇంట్లో నుంచి తరిమేయటం, హీనంగా చూడటం మనందరికీ తెలుసును. హిజ్రాలు, కొజ్జాలుగా పిలవబడే వారి జీవితాలు 'ఒక హిజ్రా కథ' పుస్తకం చదివిన తర్వాత బాగా తెలిసొచ్చింది. వసుధేంద్ర కథలు వివరంగా చెప్పాయి. ఆ రోజుల్లో 'ఫైర్', 'వాటర్' సినిమాలు ఎంత సంచలనం! 1969లో న్యూయార్క్‌లో వీరున్న రెస్టారెంటులో కాల్పులు జరిపి కొందరిని పొట్టన పెట్టుకున్న దగ్గర నుండి %వా+దీూ%ల గమనం మరింత ఐక్యమై, పెను ఉద్యమంగా ముందుకు దూసుకుపోతున్నది. రెయిన్‌బో జెండాలతో ప్రపంచమంతా రెపరెపలాడుతున్నది. మన దేశంలో ఆర్టికల్ 377 రద్దు దగ్గర నుండి రంగుల రాట్నమై తిరుగుతున్నది. మన దేశంలోనూ ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంతాల్లో వీరంతా జతగా 'ప్రైడ్ మార్చ్'లు నిర్వహిస్తున్నారు. దళితులు, మైనారిటీలు, బ్లాక్స్, అనాథలు, అభాగ్యులు, అధోజగత్సహోదరుల మాదిరిగా వీరిది మనం పట్టించుకోవాల్సిన చరిత్ర. వారు వేరు కాదని మనలోని వారేనని భరోసా ఇవ్వవలసిన క్షణమిది. వారి ఐడెంటిటీని గొప్పగా విప్పి చెబుతున్న వైనం చరిత్రాత్మకం. మనమందరం ఎంతో ఇష్టపడే సేపియన్ లాంటి అద్భుతమయిన పుస్తకాలనం దించిన యువాల్ నోవా హరరి ఒక 'గే'. గొప్ప చరిత్రకారుడు. విపాసన ధ్యానం 'నా జీవితాన్ని మార్చేసింది' అని గర్వంగా ప్రకటించిన ఈ కాలపు మేధావి. మరో 'గే'ని పెళ్లి చేసుకుని ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా అద్భుత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. మొన్నటికి మొన్న కరోనా విపత్తులో ప్రపంచ ఆరోగ్య సంస్థకు కొన్ని మిలియన్ డాలర్ల విరాళాలు ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత జరుగుతున్నా నేడు కాలిఫోర్నియాలో ఇళ్ళు లేని వాళ్లల్లో 40 శాతం మంది వర్గానికి చెందిన వారేనని తెలిసి బాధ కలిగింది. ఇప్పటికే ఇళ్ల నుంచి గెంటి వేయబడుతున్నవారు, సంఘ బహిష్కృతులు మన దేశంలో మాదిరిగానే అధికంగా ఉండటం వీరి ఈ ప్రయాణం ఎంతటి ముళ్ల బాటో తెలియజెబుతున్నది. ఏ దేశ చరిత్ర చూసినా, ఏ పుటలు వెదికినా శోక భరితమయిన అక్షర సమూహామీ వర్గం! వీరిని అక్కున చేర్చుకుందాం. వీరి తరఫున నిలబడదాం. వీరి హక్కుల కోసం, స్వేచ్ఛకోసం నినదిద్దాం. వీరూ మనలోని వారేనని చాటి చెబుదాం.

# బ్రిటన్‌లో కార్మికవర్గ పోరాటాల వెల్లువ

దేశంలో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యను దాటిపోయి 12.5 శాతానికి చేరుకుంది. నిత్యావసర వస్తువుల ధరలన్నీ ఆకాశానికి అంటుతున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం విధించిన అధిక పన్నులు, రుణ భారం....వీటన్నిటినీ తట్టుకోడానికి తమ వేతనాలు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కార్మికుల నిజ వేతనాలు దారుణంగా పడిపోతున్నాయి. కొన్ని రంగాల్లో కార్మికుల వేతనాలు పెంచడానికి యాజమాన్యాలు ముందుకొస్తున్నప్పటికీ ద్రవ్యోల్బణం నుండి రక్షణ కల్పించే స్థాయిలో లేకపోవడంతో వారు చర్చల నుండి బయటకు వచ్చి సమ్మెల్లో పాల్గొంటున్నారు. ఒకవైపు కనీవిని ఎరుగని ఎండలు..మరోవైపు భరించలేని ధరలు..బ్రిటిష్ ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. బ్రిటన్ చరిత్ర లోనే ఎన్నడూ ఎరుగనంత అత్యధిక స్థాయిలో 40.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఈ ఏడాది జులై 19న లింకన్ షైర్ నగరంలో నమోదైంది. గత మూడు నెలల కాలంలో బ్రిటన్‌ను మూడు హీట్‌వేవ్‌లు తాకాయి. ప్రజలు ఇళ్లలో నుండి బయటకు రావడానికే భయపడిపోయారు. సాయంకాలం అయితే చాలు, ఎక్కడ నీరు కనిపిస్తే అక్కడ మునిగి సేద దీరడానికి ప్రయత్నించారు. ద్రవ్యోల్బణం 10 శాతం దాటిపోవడంతో అధిక ధరల మంటను తట్టుకోలేక బ్రిటిష్ కార్మికవర్గం గత 40 ఏళ్లలో మొదటి సారి అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున సమ్మె బాట పట్టింది. పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బ్రిటన్ రేల్వే, పోస్టల్, పోర్ట్, బస్ సర్వీసు కార్మికులు, ఎయిర్‌లైన్స్ సిబ్బంది, నర్సులు, టీచర్లు..ఒకరేమిటి అన్ని రంగాల కార్మికులు సమ్మెల్లోకి దిగుతున్నారు. చివరికి లాయర్లు కూడా ప్రజలు తమకు ఇచ్చే ఫీజులు చాలటం లేదు కనుక ప్రభుత్వం కొంత గ్రాంటుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. దీన్ని పరిశీలకులు "కార్మిక నిరసనల వేసవి" (సమ్మర్ ఆఫ్ లేబర్ డిస్‌కంటెంట్) అంటున్నారు. 1970వ దశకంలో చూసినట్లే కార్మికవర్గ పోరాటాల వెల్లువను ఆ దేశం నేడు చూస్తున్నది. బ్రిటన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్నీ, పాలక వర్గం తీవ్రమైన రాజకీయ సంక్షోభాన్నీ ఎదుర్కొంటున్న సమయంలో పాలకులు తమపైకి నెట్టేస్తున్న సంక్షోభ భారాల నుండి తప్పుకోడానికి కార్మికవర్గం సమ్మె పోరాటాల్లోకి అనివార్యంగా రావాల్సి వచ్చింది. పాలక కన్సర్వేటివ్ పార్టీ వరుస కుంభకోణాల్లో కూరుకుపోయి ప్రధాని బోరిస్ జాన్సన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. తదుపరి ప్రధానమంత్రి పదవికి కన్సర్వేటివ్ పార్టీ నాయకులు రిషి సునాక్ (ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అల్లుడు), లిజ్ ట్రస్ మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగుతోంది. అసలే ఆర్థిక మాంద్యం. దానికి తోడు అమెరికాతో కలిసి బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలు కోరి తెచ్చుకున్న ఉక్రెయిన్ యుద్ధం. వీటితో దేశంలో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యను దాటిపోయి 12.5 శాతానికి చేరుకుంది. నిత్యావసర వస్తువుల ధరలన్నీ ఆకాశానికి అంటుతున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం విధించిన అధిక పన్నులు, రుణ భారం... వీటన్నిటినీ తట్టుకోడానికి తమ వేతనాలు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కార్మికుల నిజవేతనాలు దారుణంగా పడిపోతున్నాయి. కొన్ని రంగాల్లో కార్మికుల వేతనాలు పెంచడానికి యాజమాన్యాలు ముందుకొస్తున్నప్పటికీ ద్రవ్యోల్బణం నుండి రక్షణ కల్పించే స్థాయిలో లేకపోవడంతో వారు చర్చల నుండి బయటకు వచ్చి సమ్మెల్లో పాల్గొంటున్నారు. దాంతో ఈ వేసవి కాలంలో బ్రిటన్ 1970వ దశకంలో మాదిరిగా కార్మిక వర్గ అశాంతిని చూస్తుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఆనాడు కార్మిక సమ్మెతో దేశ ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోయింది. పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో వీధులన్నీ చెత్తతో నిండిపోయాయి. చివరికి చనిపోతే, శవాలు కూడా పూడ్చకుండా వదిలివేయబడ్డాయి. బ్రిటన్ రైల్వే కార్మికులు ఆగస్టు 18,19 తేదీల్లో రెండు రోజులపాటు గత ముప్పయ్యేళ్లలో చూడని అతి పెద్ద సమ్మె చేశారు. సమ్మెలో వేలాది మంది కార్మికులు పాల్గొనడంతో రెండు రోజుల పాటు లండన్ నగరంలోని అండర్ గ్రౌండ్ రైళ్ల (ట్యూబ్ రైళ్లు)తో సహా దేశంలోని రైలు రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. తూర్పు ఇంగ్లండ్‌లోని అతి పెద్ద పోర్టు అయిన ఫెలిక్స్‌స్టోవెలో డాక్ కార్మికులు ఎనిమిది రోజుల పాటు పని నిలిపేసి రికార్డు సృష్టించారు. శుక్రవారం నుండి బ్రిటన్ లోని 1,70,000 మంది టెలికమ్, పోస్టల్ కార్మిలు ఆరు రోజుల పాటు సమ్మె చేస్తున్నారు. ఇందులో రాయల్ మెయిల్‌కు చెందిన 1,15,000 మంది ఉన్నారు. 2013లో రాయల్ మెయిల్‌ను ప్రయివేటీకరించిన తరువాత పోస్టల్ కార్మికులు చేస్తున్న తొలి జాతీయ సమ్మె ఇది. ప్రపంచ వ్యాపితంగా 180 దేశాల్లో టెలికమ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి టెలికమ్ కంపెనీ బి.టి గ్రూపులోని 40,000 మంది కార్మికులు కూడా సమ్మెకు దిగారు. ఆగస్టు 30,31 రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మెలో లండన్ నగరం లోని బి.టి గ్రూపు కార్యాలయ సిబ్బందే కాకుండా ఇంజినీర్లు ఇతర పైస్థాయి సిబ్బంది కూడా పాల్గొంటున్నారు. ఆగస్టు 26, 27, 30 తేదీల్లో మూడు రోజుల పాటు క్రౌన్ ఆఫీసు లోని 3,500 మంది పోస్టాఫీస్ కార్మికులు, సప్లయి చైన్, అడ్మిన్ కార్మికులు కూడా సమ్మె చేస్తున్నారు. బ్రిటిష్ కమ్యూనికేషన్స్ వర్కర్స్ యూనియన్ (సిడబ్ల్యుయు) సమ్మె బాలెట్‌లో 90 మంది కార్మికులు సమ్మెకు సై అన్నారని యూనియన్ ప్రధాన కార్యదర్శి డేవ్ వార్డ్ చెప్పారు. పోస్టాఫీసు కార్మికులు మే 3 నుండి సమ్మెకు దిగడం ఇది నాల్గవ సారి. ద్రవ్యోల్బణం 12 వరకు పెరిగిపోతే యాజమాన్యాలు కేవలం 5 శాతం వేతనం పెంచుతామనీ, 500 పౌండ్ల బోనస్ ఇస్తామని ప్రకటించడం కార్మికలను సంతృప్తి పరచలేదు. 'ఈ జీవన వ్యయ సంక్షోభంలో మేము మా ఉద్యోగాలు, వేతనాలు, జీవన పరిస్థితులను రక్షించుకోడానికి ఎంతవరకైనా పోరాడతాం' అని బ్రిటిష్ ప్రధాన కార్మిక సంఘం 'యునైట్' అధ్యక్షురాలు షారొన్ గ్రహమ్ చెప్పారు. బ్రిట్‌లో ద్రవ్యోల్బణం గత 40 ఏళ్లలో ఎన్నడూ చూడనంత అధిక స్థాయికి చేరుకుంది. ఈ వేసవిలో అది 13 శాతానికి తాకవచ్చునని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ తెలిపింది. దాంతో బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ సుదీర్ఘ కాల మాంద్యంలోకి అడుగుపెట్టింది. "నిజవేతనాలు రికార్డు స్థాయిలో పడిపోతున్న ఈ తరుణంలో కార్మికుల వేతన విలువను కాపాడుకోడానికి గతంలో ఎన్నటికన్నా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలి" అని గ్రహం చెప్పారు. ఇంతటి మాంద్యం, ద్రవ్యోల్బణం లోనూ (మాంద్యోల్బణం–స్టాగ్‌ఫ్లేషన్) కార్మికుల వేతనాలు తగ్గిపోతున్నాయే గాని పెట్టుబడిదారుల లాభాలు మాత్రం తగ్గడం లేదు. వాళ్లు వేలాది కోట్ల పౌండ్ల సంపద ఈ ఆపద కాలంలో కూడా పోగు చేసుకుంటున్నారు. మరోవైపు కార్మికులకు వేతనాలు పెంచడం వల్లే ద్రవ్యోల్బణం పెరుగుతున్నదని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌తో సహా పెట్టుబడిదారీ బాజాలన్నీ ప్రచారం చేస్తున్నాయి. కానీ "వేతనాల వల్ల ద్రవ్యోల్బణం పెరగడం లేదు, ఆహారం ధరలు విపరీతంగా పెరగడం వల్లనే ద్రవ్యోల్బణం పెరుగుతోందని జులై నెల ద్రవ్యోల్బణం రికార్డు తెలియజేస్తోందని గ్రహం స్పష్టం చేశారు. బ్రిటన్ పెట్టుబడిదారుల లాబీ గ్రూపు 'సిబిఐ' కూడా కార్మిక సమ్మెలకు వ్యతిరేకంగా ప్రచారం అందుకుంది. 'ఇంధన ధరలతోపాటు అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్న తరుణంలో కార్మికుల సమ్మెను అర్ధం చేసుకోగలం' అని చెబుతూనే, అయితే అత్యధిక కంపెనీలు 'ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచగలిగే సామర్థ్యం గలిగి లేవు' అని పేర్కొన్నది. మొత్తంమీద కంపెనీలది లాభాల సమస్యయితే కార్మికులు జీవన్మరణ సమస్యతో పోరాడుతున్నారు. సమ్మెలను అడ్డుకోడానికి బ్రిటిష్ కన్సర్వేటివ్ ప్రభుత్వం రెండు విధాలుగా కుట్రలు చేస్తోంది. ఒకవైపు అది సమ్మెలు భగ్నం చేయడం కోసం సమ్మె చేసే కార్మికుల స్థానంలో ఏజెన్సీ స్టాఫ్ నియమించుకోడానికి అనుమతిస్తూ ఇటీవల చట్టం చేసింది.

# తెలంగాణలో డైవర్షన్ పాలిట్రిక్స్

హైదరాబాద్, ఆగస్టు 28 : తెలంగాణ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ గతంలో ఎన్నడూ ఎదుర్కోనన్ని చిక్కులను ఇటీవలి కాలంలో ఎదుర్కొన వలసి వస్తున్నది. వరుస సమస్యలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న టీఆర్ఎస్ ఆ సమస్యల నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి అంది వచ్చిన ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకోవాలనుకుంటోంది. అవకాశాలు అంది రాకపోతే సృష్టించుకోవాలని ప్రయత్నిస్తున్నది. అదిగో అలాంటి ప్రయత్నమే రాజాసింగ్ అరెస్టు అని పరిశీలకులు అంటున్నారు. మునావర్ స్టాండప్ కామెడీ షో, దానికి వ్యతిరేకంగా ఘోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన, ఆ తరువాత మత విద్వేషాలకు దోహదపడే విధంగా వివాదాస్పద వీడియో విడుదల చేసి అది తన కామెడీ షో అనడం ఇవన్నీ కూడా ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి టీఆర్ఎస్ సృష్టించుకున్న అవకాశంగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే.. మామూలుగా వంద మంది రాజాసింగ్ లు వివాదాస్పద కామెంట్లు, చేసినా, వీడియోలు చేసి విడుదల చేసినా హైదరాబాద్ మహానగరంలో మత విద్వేషాలు పెచ్చరిల్లే అవకాశం లేదు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కావడానికి ముందు హైదరాబాద్ లో మత కల్లోలాలు జరిగేవి.. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకున్న చర్యలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఆయన తరువాత చంద్రబాబు నాయుడు హయాంలో కూడా హిందూ ముస్లింల మధ్య సామరస్యమే కొనసాగింది. హైదరాబాద్ లో సున్నిత అంశాల మధ్య ముస్లిం, హిందువులు సంయమనం పాటిస్తున్నారు. ఎవరో రెచ్చగొట్టారని రెచ్చిపోయే పరిస్థితి లేదు. మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా హైదరాబాద్ విలసిల్లుతోంది. అటువంటి హైదరాబాద్ లో రాజాసింగ్ తీరు మత సామరస్యాన్ని రెచ్చగొడుతోందంటూ టీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను, విమర్శలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. మునావర్ కామెడీ షో, దానిని అడ్డుకోవడానికి జరిగిన ప్రయత్నాన్ని భూతద్దంలో చూపి హైదరాబాద్ లో మత కల్లోలాలు జరగబోతున్నాయన్నంతగా హడావుడి చేయడం వెనుక టీఆర్ఎస్ పక్కా వ్యూహం ఉందని పరిశీలకులు అంటున్నారు. కేసీఆర్ కు మొదటి నుంచీ కూడా డైవర్షన్ పాలిటిక్స్ అలవాటేననీ, ఇప్పుడు కూడా అదే చేస్తున్నారనీ అంటున్నారు. ఒక వైపు కాళేశ్వరం వైఫల్యం, లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన ఆ ప్రాజెక్టు ఒకే ఒక్క వరదకు ఎందుకూ పనికి రాకుండా పోవడం, దానిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతుండటం, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కేసీఆర్ తనయ కవిత పేరు ప్రముఖంగా బయటకు రావడం, అలాగే కుమారుడు కేసీఆర్ కు సంబంధించినదడిగా చెబుతున్న ఫీనెక్స్ కంపెనీపై ఐటీ దాడులు వంటి అంశాలపై చర్చకు అవకాశం లేకుండా ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికే రాజాసింగ్ ఇష్యూకు అంత హైప్ ఇచ్చారని విశ్లేషిస్తున్నారు. పాత బస్తీలో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారిందనీ, అల్లర్లు జరుగుతున్నాయనీ టీఆర్ఎస్ సర్కార్ చేస్తున్న ప్రచారం, ఆర్భాటం అన్నీ కూడా ఈ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని అంటున్నారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, పాలనా వైఫల్యాలు, తన కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఇలా ముప్పేట దాడిలో ఉక్కిరి బిక్కిరైపోతున్న కేసీఆర్.. రాజా సింగ్ వ్యవహారానికి అవసరానికి మించిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తున్నారని పరిశీలకులు అంటున్నారు. హైదరాబాద్ లో మత వైషమ్యాలు పెచ్చరిల్లే కుట్ర, శాంతి భద్రతలకు విఘాతం అంటూ టీఆర్ఎస్ సర్కార్ చెబుతున్నట్లుగా హైదరాబాద్ లో పరిస్థితి లేదనీ, నగరంలో మతసామరస్యానికి విఘాతం కలిగించడం ఎవరి వల్లా కాదనీ, ప్రజలలో చైతన్యం వచ్చిందనీ పరిశీలకులు అంటున్నారు. 1984 తరువాత హైదరాబాద్ నగరంలో మత పరమైన ఘర్షణలు తలెత్తిన సంఘటన ఒక్కటీ లేదనీ, మత సామరస్యానికి ప్రతీకగా నాడు ఎన్టీఆర్ హైదరాబాద్ నగరాన్ని తీర్చి దిద్దారని అంటున్నారు. ఈ నేపథ్యంలో రాజా సింగ్ వ్యవహారంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న హడావుడి ప్రచారం అంతా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేననీ విశ్లేషిస్తున్నారు.

## యుద్ధభూమిలోకి డ్రోన్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 28:యుద్ధభూమిలో శత్రువుల ట్యాంకులు, సైనికులు, వాహనాలపై దాడి చేయడానికి భారత సైన్యం పూర్తిగా సిద్ధమైంది. స్వార్మ్ డ్రోన్‌లను తొలిసారిగా ఇండియన్ ఆర్మీ మెకనైజ్డ్ ఫోర్స్‌లో చేర్చుకుంది. ఉక్రెయిన్-రష్యా-ఉక్రెయిన్, ఆర్మేనియా-అజర్‌బైజాన్ యుద్ధంలో ఆర్టిఫిషియల్-ఇంటెలిజెన్స్, స్వార్మ్-డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించిన విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆర్మీ (ఇండియన్ ఆర్మీ) కూడా సాంప్రదాయేతర యుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. భారత సైన్యం రెండు స్వదేశీ స్టార్టప్‌ల నుంచి ఈ స్వార్మ్-డ్రోన్ టెక్నాలజీని కొనుగోలు చేసింది. ప్రమాదకర, రక్షణ కార్యకలాపాలలో ఈ సాంకేతికతను ఉపయోగించనున్నారు. అంటే శత్రువుపై నిఘాతో పాటు శత్రువును టార్గెట్ చేయడం లేదా నాశనం చేయనున్నారు. శత్రు ట్యాంకులు, సైనిక వాహనాలు, సైనికుల కవాతు దళాలను నాశనం చేయడానికి ఈ స్వార్మ్ డ్రోన్ సాంకేతికత ఉపయోగించబడుతుంది. భారత సైన్యం అందించిన సమాచార ప్రకారం, టాప్-క్లాస్ డిస్ట్రప్టివ్ టెక్నాలజీతో కూడిన స్వార్మ్ డ్రోన్‌ల మెకనైజ్డ్ ఫోర్సెస్ లో చేరడం వల్ల భద్రతకు సంబంధించిన భవిష్యత్తు సవాళ్లతో పోరాడడంలో సైన్యానికి సహాయపడుతుంది. ఇది వైమానిక విన్యాసాలలో భూ బలగాలకు కూడా సహాయపడుతాయి. చైనా వద్ద ఆర్టిఫిషియల్-ఇంటెలిజెన్స్(ఐఎ), డ్రోన్ సాంకేతికత ఇప్పటికే ఉంది. తూర్పు లడఖ్‌కు ఆనుకుని ఉన్న ఒంఅలో ఇలాంటి వాటిని మోహరించింది భారత సైన్యం.

## ఆ ప్రపంచంలో ఏడాదికి 11 రోజులు

న్యూఢిల్లీ, ఆగస్టు 28 :ఈ విశ్వంలో భూమికి మించిన పెద్ద జీవగ్రహం ఉందా అంటే కచ్చితంగా లేదనే సమాధానం వినిపిస్తుంది. అయితే కొన్నాళ్లుగా భూమిపై నివసించే జనాభా పెరిగిపోతుండటంతో మరో గ్రహంపై నివసించేందుకు గల అవకాశాలను సైంటిస్టులు పరిశీలిస్తూ వస్తున్నారు. ఈ మేరకు సౌరవ్యవస్థ వెలుపల గ్రహాల కోసం వెతుకుతున్న ఖగోళ శాస్త్రవేత్తలకు మార్గనిర్దేశం చేసేలా చాలా లోతైన సముద్రాన్ని కలిగి ఉండే గ్రహం కనుగొనబడింది. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇది భూమిని పోలిన గ్రహం. సౌరవ్యవస్థకు అవల కనిపించిన ఈ భూమి మన భూమి కంటే 70 రెట్లు పెద్దది. అంతేకాకుండా మన భూమి కంటే ఐదు రెట్లు బరువైనది. ఈ గ్రహంపై సంవత్సర కాలం అంటే 11 రోజులు మాత్రమేనని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ గ్రహంపై రెండు సూర్యుళ్లు ఉంటారు. ఒకదాని చుట్టూ భ్రమణాన్ని 11 రోజుల్లో పూర్తి చేస్తుండగా మరోదాని చుట్టూ తిరిగేందుకు 1400 సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కెనడాకు చెందిన మాంట్రియల్ విశ్వవిద్యాలయ పరిశోధకుల బృందం ఈ భూమిని కనుగొంది. సూపర్ ఎర్త్ అని ఈ గ్రహానికి సైంటిస్టులు నామకరణం చేశారు. ఈ మేరకు టీవోఐ-1452బి అని పేరు పెట్టారు. ట్రాన్సిటింగ్ ఎక్సోప్లానెట్ సర్వే శాటిలైట్ (టీఈఎస్ఎస్), భూ ఆధారిత టెలిస్కోప్‌ల పరిశీలన సమయంలో ఈ గ్రహాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. సూపర్ ఎర్త్‌పై హైడ్రోజన్, హీలియంతో కూడిన రాతి గ్రహం అయి ఉండొచ్చని, దీనిపై వాతావరణం తక్కువగా, లేదంటే అసలు ఉండకపోవచ్చని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. ఈ గ్రహం మొత్తం ద్రవ్యరాశిలో 30 శాతం వరకు సముద్ర ప్రపంచం ఉన్నట్లు అనుకరణలు చూపిస్తున్నాయి. ఈ భూమితో పోల్చి చూస్తే మన భూమిపై ఉన్న 70 శాతం నీటి ప్రాంతాలు మొత్తం ద్రవ్యరాశిలో కేవలం 1 శాతం మాత్రమే. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ అతిపెద్ద భూమి మనకు 100 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. అంటే మన లాంటి భూమి మరోటి ఉందని మురిసిపోవడం తప్ప చేసేది ఏమీ లేదు. ఎందుకంటే ఒక కాంతి సంవత్సరమంటే.. దాదాపు 9 లక్షల 50 వేల కోట్ల కిలోమీటర్లు. ఈ లెక్కన 100 కాంతి సంవత్సరాలు అంటే ఎంత దూరంలో ఉందో ఊహిస్తేనే కష్టంగా ఉంది.

## ఇంటింటికి పోస్టల్ సేవలు





ముంబై ఆగస్టు 28 :ప్రస్తుతం పోస్టల్ శాఖ తన కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోంది. గతంలో లెటర్లకే పరిమితమైన పోస్టాఫీసులు.. ఇప్పుడు ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర స్కీమ్‌లు కూడా అందిస్తున్నాయి. బ్యాంకుల వల్ల పలు సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఇక ఇండియన్ పోస్టల్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది మరో 10,000 పోస్టాఫీసులను ఏర్పాటు చేసేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం తెలిపింది. ఇది కాకుండా, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్లడానికి ప్రాజెక్టులు, సాంకేతికతలపై కూడా కృషి చేస్తోంది. సీఐఐ సదస్సులో తపాలా శాఖ కార్యదర్శి అమన్ శర్మ మాట్లాడుతూ.. ఈ శాఖకు ప్రభుత్వం రూ. 5,200 కోట్లు కేటాయించిందని తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి పోస్టాఫీసులను ఆధునీకరించేందుకు ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సాంకేతికత ఉపయోగించి ఇటీవలే గుజరాత్‌లో డ్రోన్ల ద్వారా డెలివరీ పూర్తి చేశామని శర్మ తెలిపారు. 2012లో ప్రారంభించిన ఐటీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం కోరిందని తెలిపారు. తపాలా, వివిధ ప్రభుత్వ సేవలను త్వరలో ప్రజల ఇంటింటికీ అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు పోస్టాఫీసుల వద్దకు రావాల్సిన అవసరం లేదన్నారు. అలా కాకుండా సాంకేతికత సహాయంతో, వారి డోర్‌స్టె?ప్ సేవలను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఇండియా పోస్ట్ తన పరిధిని విస్తరించడానికి, మరిన్ని పోస్టాఫీసులను ఓపెన్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, దేశ వ్యాప్తంగా 10,000 పోస్టాఫీసులను ప్రారంభించేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం పొందిందని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 వేల కొత్త పోస్టాఫీసులను ప్రారంభించాలని యోచిస్తున్నారు. దీని తర్వాత మొత్తం పోస్టాఫీసుల సంఖ్య దాదాపు 1.7 లక్షలకు పెరగనుంది. ఇండియా పోస్ట్ మెయిల్ డెలివరీ, చిన్న పొదుపు పథకాల కింద డిపాజిట్లు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ఐ), రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్‌పిఎల్ఐ) కింద జీవిత బీమా రక్షణను అందించడం, బిల్లుల సేకరణ, ఫారమ్‌ల విక్రయం మొదలైన రిటైల్ సేవలను అందిస్తుంది.

# తెలంగాణ గవర్నర్ గా గులాం నబీ ఆజాద్..?




న్యూఢిల్లీ, హైదరాబాద్, ఆగస్టు 28:కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గులాం నబీ ఆజాద్ భవిష్యత్ పై ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పని చేసిన ఆయన అనూహ్యంగా రాజీనామా చేయడం హస్తం శ్రేణులను అవాక్కయ్యేలా చేసింది. అయితే ఆజాద్‌పై గత కొంత కాలంగా బీజేపీ నజర్ వేసిందని.. బీజేపీతో ఉన్న ముందస్తు అవగాహన ప్రకారమే ఆయన అదును చూసి రాజీనామా చేశారనే ప్రచారం తెరపైకి రావడం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్‌ను వీడి బయటకు వచ్చిన ఆజాద్‌కు కేంద్రంలోని బీజేపీ త్వరలో కీలక పదవి అప్పగించబోతుందనే ప్రచారం గుప్పుమంటోంది. త్వరలో జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన కసరత్తు షురూ చేసింది. ఈ క్రమంలో ఆజాద్‌ను ఇక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిచడం లేదా మరో రాష్ట్రానికి గవర్నర్‌గా పంపించే అవకాశాలు ఉన్నాయంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో సుధీర్ఘ అనుభవం కలిగిన గులాం నబి ఆజాద్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా వ్యవహరించారు. పార్టీలో ఎన్నో సమస్యల పరిష్కారంలో ఆయనది కీలక పాత్ర. అయితే గత కొంత కాలంగా పార్టీకి క్రమంగా దూరం అవుతూ వస్తున్న ఆజాద్ పట్ల గతంలో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఆజాద్ డీసెంట్‌గా మాట్లాడుతారని, ఎప్పుడూ అనుచిత భాష మాట్లాడరని ఆయన నుంచి మనం ఇదే నేర్చుకోవాలని, ఆయనంటే తనకెంతో గౌరవమని చెప్పుకొచ్చారు. ప్రధానికి ఆజాద్ పట్ల ఉన్న ఈ సాఫ్ట్ కార్మర్‌నే కారణంగా చూపుతూ ఆయన త్వరలో బీజేపీలో చేరబోతున్నారనే ప్రచారం తెరపైకి తీసుకువస్తున్నారు. జరుగుతున్న ప్రచారం ప్రకారం గులాం నబీ ఆజాద్‌ను తెలంగాణ గవర్నర్‌గా పంపే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుత గవర్నర్ తమిళిసై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా వ్యవహరిసున్నారు. అలాగే తెలంగాణలో బీజేపీ అధికారం కోసం గట్టి ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అపారమైన అనుభవం కలిగిన గులాం నబీ ఆజాద్‌కు తెలంగాణ గవర్నర్‌గా పంపడం ద్వారా మైనార్టీ ఓటర్లను సైతం ఆకర్షించే అవకాశాలపై బీజేపీ ఫోకస్ పెట్టిందనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జాతీయ మీడియాలో ఆజాద్‌కు సంబంధించి రకరకాల ప్రచారాలు తెరపైకి వస్తున్నాయి. బీజేపీతో అవగాహన ఒప్పందం ఎలా ఉన్నా ఆయన ఇతర పార్టీల్లో కలిసే ప్రసక్తిలేకపోవచ్చనే మరో చర్చ ప్రస్తావనకు వస్తోంది. జమ్ముకశ్మీర్ రాజకీయాల్లో మరింత యాక్టివ్ రోల్ పోషించేందుకు ఆయన సొంత పార్టీ ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు ప్రసారం చేస్తోంది. రాజకీయంగా వివాదరహితుడిగా పేరున్న ఆజాద్‌కు దేశవ్యాప్తంగా మంచి పరిచయాలు ఉన్నాయి. ఈ పరిచయాల ఆధారంగా సొంత పార్టీ ఏర్పాటు చేసి కశ్మీర్‌పై ఫోకస్ పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. ఇదే సమయంలో జాతీయ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ ఎజెండాపై ఏమైనా ఆలోచించనున్నారా? అనే చర్చ కూడా మొదలైంది. ఇదిలా ఉంటే ఆజాద్ బాటలో మరి కొంత మంది కాంగ్రెస్ నేతలు పయనిస్తున్నారు. కశ్మీర్‌లో మరి కొంత మంది కాంగ్రెస్‌ను వీడినట్లు తెలుస్తోంది. మొత్తంగా గులాం నబి ఆజాద్ రాజీనామా రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఆజాద్ స్ట్రోక్' ఎలాంటి పరిణామాలకు దారి తీస్తోందో కాలమే నిర్ణయించనుంది.

## పావురాల విసర్జనతో ప్రాణంతకం



హైదరాబాద్, ఆగస్టు 28:శాంతికి చిహ్నం.. భాగ్యనగర సంస్కృతిలో భాగమైన కపోతాలు.. ప్రజారోగ్యానికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయా..? జీవవైవిధ్య పరిరక్షణ.. ఆహ్లాదం కోసమో లేక అన్ని విధాలా కలిసి వస్తుందన్న నమ్మకంతో నగరవాసులు పెంచుకునే పావురాలు జనానికి తీవ్రమైన శ్వాసకోస వ్యాధులను వ్యాపింపజేస్తున్నాయా..? ఇటీవల ఓ ప్రముఖ సినీనటి భర్త మరణానికి పావురాల విసర్జితాలే కారణమా..? ఈ ప్రశ్నలన్నీ సామాజిక మాధ్యమాల్లో ఇటీవలి కాలంలో వైరల్‌గా మారడంతో పాటు పలు చర్చోపచర్చలకు కారణమైన విషయం విదితమే. అయితే తన భర్త మరణానికి పావురాలు కారణం కాదని ఆ నటి స్పష్టత ఇచ్చింది. కాగా ఇదే తరుణంలో నగరంలో పావురాల సంఖ్య పెరిగితే రాజధాని గ్రేటర్ హైదరాబాద్ సిటీ రోగాల అడ్డాగా మారడం తథ్యమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పావురాల విసర్జితాలతో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు అమెరికా విడుదల చేసిన తాజా అధ్యయన నివేదిక హెచ్చరించిందని సెలవిస్తున్నారు. పావురాల విసర్జితాల నుంచి ఇన్‌ఫెక్షన్లు, వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని, వాటి వల్ల డజనుకుపైగా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని.. ప్రధానంగా ఈ ఇన్‌ఫెక్షన్లతో చర్మం, నోరు, ఊపిరితిత్తులు, ఉదరకోశం దెబ్బతింటున్నాయని తాజా అధ్యయనం సైతం తేల్చి చెప్పింది. రాష్ట్ర రాజధానిలో పావురాల సంఖ్యను కచ్చితంగా ఎంత ఉందో ప్రభుత్వం వద్ద ఎటువంటి సమాచారం లేనప్పటికీ దాదాపు 6 లక్షల పావురాలు నగరంలో ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పావురాలతో ఎలాంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయో తేటతెల్లం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పక్షి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వాసుదేవరావు బృందం గతంలో అధ్యయనం జరిపింది. నగరంలో శరవేగంగా పెరుగుతున్న పావురాలను కట్టడి చేసేందుకు వెంటనే చర్యలు ప్రారంభించకుంటే సమీప భవిష్యత్తులో ప్రజలు తీవ్రమైన శ్వాస సంబంధ వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని ఈ బృందం హెచ్చరించింది. పావురాల విసర్జితాలు ఎండిపోయి పొడిలామారి గాలిలో చేరుతున్నాయి. పావురాల రెక్కల ద్వారా ఇవి వేగంగా వ్యాపిస్తున్నాయి. వాటిని ఎక్కువగా పీల్చే వారు శ్వాస సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే క్రమంగా మగతగా అనిపించడం, తలనొప్పి రావడం, కొద్దిరోజులకే పక్షవాతానికి దారితీస్తుంది. అది చివరకు మృత్యువుకు కారణమవుతుందని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో ఈ తరహా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వాసుదేవరావు తెలిపారు. అందుకు పావురాలు కారణమన్న విషయాన్ని ప్రజలు గుర్తించడం లేదని, వాటిని పెంచుతూనే ఉన్నారని చెబుతున్నారు. నగరంలో మరో రెండు, మూడేళ్లలో పావురాల సంఖ్య 10 లక్షలు దాటే పరిస్థితి ఉందని ఆయన స్పష్టం చేశారు

## మళ్లీ విరాళాల డ్రైవ్ లోజనసేన

జనసేన

హైదరాబాద్, ఆగస్టు 28:జనసేన పార్టీపై వైసీపీ విపరీతమైన విమర్శలు చేస్తూ ఉంటుంది. ఆ విమర్శల సారాంశం ఇతర పార్టీల నుంచి డబ్బు తీసుకున్నారని. కానీ వాస్తవంగా పవన్ కల్యాణ్ తన సొంత డబ్బును పార్టీ కోసం ఖర్చు పెడుతున్నారు. రాజకీయాల్లో ఫోర్స్‌గా మారలేదన్న కారణంతో బడా కార్పొరేట్లు కూడా విరాళాలు ఇవ్వడం లేదు. దీంతో జనసేన పార్టీకి ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వారికి ఉన్న బలం బలగం మొత్తం జనసైనికులే. అందుకే జనసైనికుల సాయంతోనే పార్టీ ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కాలని భావిస్తున్నారు. జనసేనకు విరాళాల సేకరణకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు నాగబాబు. "నా సేన కోసం నా వంతు" అంటూ జనసేన విరాళాల సేకరణ ప్రారంభించారు. నిజానికి ఎప్పట్నుంచో జనసేనకు విరాళాలివ్వాలనుకునేవారి ఓ విండో అందుబాటులో ఉంది. దాని ద్వారా నెలవారీ సాయం చేస్తున్న కార్యకర్తలు చాలా మంది ఉన్నారు. అయితే ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో పార్టీ పరమైన ఖర్చులు పెరిగిపోతాయని.. వాటిని తట్టుకోవాలంటే విరాళాల సేకరణలో జోరు పెంచాలని నిర్ణయించుకున్నారు. జనసేన పార్టీకి గతంలో విరాళాలు బాగా వచ్చేవి. గత ఎన్నికలకు ముందు.. జనసేన పార్టీ కి కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా సహకారం అందించాయి. ఆ ఎన్నికల్లో జనసేన ఆరు శాతం ఓట్లు సాధించింది. పవన్ కల్యాణ్ కూడా ఓడిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. విరాళాలు తగ్గిపోయాయి. దాంతో పవన్ కల్యాణ్ పార్టీ నడపడం కోసం అయినా సినిమాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. రైతు భరోసా యాత్రకు సొంత డబ్బులే పవన్ ఇస్తున్నారు. కొంత మంది పార్టీ నేతలు విరాళం ఇచ్చినా అది చాలా స్వల్పమే. ఇప్పుడు జనసైనికులు ఎంత మేర అండగా నిలిస్తే.. జనసేనకు అంత ఆర్థిక పరిపుష్టి ఉంటుంది.

# అభివృద్ధికి ఆమడ దూరం ధర్మాపూర్: మాజీ వైస్ ఎంపీపీ బిచ్చిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 ఆగస్టు ప్రజా పాలన : పల్లెలు పురోగతి సాధిస్తేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి పల్లె ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి పల్లె ప్రగతిని ప్రవేశపెట్టారు. ప్రతి పల్లెకు స్టేట్ ఫైనాన్స్ 15వ ఆర్థిక నిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిధులు మంజూరు అవుతున్నాయి. గ్రామ ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచులు అధికారులు కలిసి గ్రామాభివృద్ధికి ఈ నిధులను వెచ్చించాల్సి ఉంటుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళికలను తయారు చేసుకోవాలి. ప్రణాళిక అబద్ధంగా ప్రతి పనిని సక్రమంగా ప్రదోపయోగంగా చేపట్టాలి కానీ కొందరు ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి చేపట్టాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులే ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. నిధులు ఉన్న అభివృద్ధి పనులు చేపట్ట లేక చతికిల పడుతున్నారు. ధారూర్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామములో ఏ వీధి చూసిన బురదతో కూడిన రోడ్లు దర్శనమిస్తాయి. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్న చందంగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు. పొలాలకు వెళ్లే పానాది రోడ్లు వర్షాకాలంలో బురదమయంగా మారి నడవలేని స్థితి దాపురించింది. పానాది రోడ్ల నుండి ట్రాక్టర్ వెళ్లలేక బురదలోనే కూరుకుపోయి ఉన్నదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కాలిబాటన కూడా వెళ్లలేని స్థితి దాపురించిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడున్నర సంవత్సరాల పదవీకాలం పూర్తి కావస్తున్నా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం విచారకరమని గ్రామస్తులు వాపోతున్నారు. మున్నూరు సోమారానికి అనుబంధ గ్రామంగా ఉన్న ధర్మాపూర్ గ్రామం నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడింది. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో సాక్షిభూతంగా నిలిచింది. పల్లె ప్రగతిలో భాగంగా స్మశాన వాటిక పారిశుధ్యం నర్సరీ హరితహారం అంతర్గత రోడ్లు ఫార్మేషన్ రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. స్మశాన వాటికకు రాకపోకలు సాగించడానికి సక్రమంగా రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది గ్రామ పారిశుద్ధ్య పనులను తడి పొడి చెత్తను సేకరించడానికి జిపి గ్రామ సిబ్బంది అనునిత్యం పనిచేయాలి. పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రతి వీధిలో కంపు కొడుతుందని వివిధ వార్డు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తడి పొడి చెత్త సేకరించడానికి వారానికి రెండు రోజులు మాత్రమే కొన్ని వార్డులలో సేకరిస్తుంది. నడి ఊరిలో పాడుబడ్డాయి ఇండ్లు ఉన్నప్పటికీ వాటిని కూల్చడానికి ప్రజాప్రతినిధులు అధికారులు ముందుకు రావడం లేదని చుట్టుపక్కల నివాసాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాడు గూడపు అంజయ్య కలవలేని నివాసాలలో విషపురుగులు చేరి చిన్నారుల పాలిట శాపాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. గూడపు అంజిలిరెడ్డి గూడెం భీమ్ రెడ్డి గూడెం పద్మావతి గవ్వల సత్యమ్మ ఇల్లు పాడుబడినప్పటికీ నేలమట్టం చేయలేదని ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. గవ్వల మల్లయ్య ఇంటిదగ్గర పెద్ద గుంత ఉన్నప్పటికీ ఇంతవరకు దాన్ని పూర్చకపోవడం విచారకరమన్నారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సీజన్ వ్యాధుల గురించి అవగాహన సదస్సు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28(ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వర్ష కొండ గ్రామంలో ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి లకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన సదస్సు శ్రీ గణేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ దోమలు తో జాగ్రత్తగా మరియు నిల్వ ఉన్న నీరు శుభ్రపరచుకోవాలి అని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో, బొలిశెట్టి రమేష్, సాగర్, రవి, శంకర్, సుధాకర్, మామిడాల వరప్రసాద్, సెమీ, మరియు ఆర్.ఎం.పి, పి.ఎం.పి, లు పాల్గొన్నారు.

## నవరసాల కూడిక "సప్త పర్ణిక"

### ప్రసిద్ధ కవి,సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్



కరీంనగర్ ప్రజాతంత్ర ఆగస్టు 28 :"సప్త పర్ణికలోని కవితలన్ని వైయక్తికమైన స్పందనలుగా కనిపిస్తాయని,చదివిన పాఠకులందరికీ నవరసాల అనుభూతిని పంచుతాయని,సున్నితమైన వస్తువులను వర్ణనలతో అద్భుతంగా వర్ణించిన వనితా రాణి కవిత్వం నిజాలను నిర్భయంగా మన ముందుంచిందని ప్రసిద్ధ కవి,సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ కొనియాడారు.ఆదివారం రోజున కరీంనగర్ లోని ఫిలింభవన్ లో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో శ్రీమతి వనితారాణి నోముల రచించిన "సప్త పర్ణిక " కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"మనసులను తట్టే కవిత్వం చిరకాలం నిలుస్తుందని, వైవిధ్యమైన శీర్షికలు కవిత్వానికి ప్రాణమని,కవయిత్రి చక్కని శీర్షికలతో సప్త పర్ణికను తీసుకురావడం అభినందనీయమని అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన సుడా ఛైర్మన్ గూడూరి వీర రామకృష్ణారావు మాట్లాడుతూ"ప్రతి ఉద్యమంలో కవుల పాత్ర శ్లాఘనీయమని,సామాజిక మార్పుకోసం కవులు మరింత ముందుండాల"ని అన్నారు.ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి మాట్లాడుతూ"కొన్ని అనుభూతులు మరచిపోలేమని,సప్త పర్ణికలోని ప్రతి కవితను తీర్చి దిద్దిన తీరు కవయిత్రిగా ఆమె కవితా పటిమకు ప్రత్యక్ష సాక్ష్యమ"ని అన్నారు.మరొక విశిష్ట అతిథి, సీనియర్ న్యాయవాది,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం రాజారెడ్డి మాట్లాడుతూ" కవి ఎప్పుడూ సమాజాన్ని పరిశీలిస్తూ ఉండాలని, సామాజిక సమస్యలపై కవితాస్త్రాలను సంధించాల"ని అన్నారు. వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాసనగొట్టు స్వప్నకృష్ణ పుస్తకాన్ని పరిచయం చేయగా తోట నిర్మలా రాణి,నోముల నరేష్ ప్రసంగించారు. కార్యక్రమంలో మాడిశెట్టి గోపాల్, పి.ఎస్.రవీంద్ర,గంప ఉమాపతి,అన్నాడి గజేందర్ రెడ్డి,అన్నవరం దేవేందర్,గాజోజు నాగభూషణం, కామారపు అశోక్ కుమార్,యన్.మురళీధర్ రావు సదాశ్రీ, బొమ్మకంటి కిషన్,అనూశ్రీ గౌరోజు, తడిగొప్పుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషి వల్ల రోడ్లు రావడం సంతోషం వ్యక్తం చేస్తున్న ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు దేరంగుల నరసింహ



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రామోజీ ఫిలిం సిటీ దగ్గర నుండి రోడ్డు విస్తీర్ణత జాలాగు పనులు మొదలుకొని పోల్కంపల్లి మీదుగా ఆక్టోపస్ వరకు పనులు వేగవంతంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చెరువతో సాగుతున్నాయి ఈ సందర్భంగా విలేకరుల తో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దేరంగుల నరసింహ మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు 27 కోట్లు తో ఖర్చు పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కృషి తోటి పనిచేస్తూ రాత్రింబవళ్లు ప్రజల కోసమే ఎంతో శ్రమించి పనిచేస్తున్న ఎమ్మెల్యే గొప్పతనాన్ని నరసింహ కొనియాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బాధ్యత తీసుకున్న తర్వాత పార్టీని మరింత ప్రతిష్ట చేసే విధంగా పనిచేస్తున్నాడని అదే కాకుండా నియోజకవర్గంలోని గ్రామల సమస్యలు పరిష్కరించే విధంగా శ్రమిస్తున్నారని దళితులకు దళిత బంధు రైతులకు రైతుబంధు మహిళలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లాంటివి పథకాలు మహిళలకు అందించి ఘనత ఎమ్మెల్యేకు దక్కిందని నరసింహ తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కొంగరకలాన్ లో కలెక్టరేట్ కార్యాలయం రావడం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రోడ్డు విస్తీర్ణతను లో భాగంగా పోల్కంపల్లి గ్రామ ప్రజలు రవాణాకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇబ్రహీంపట్నంవరకు సునాయాసంగా వాహనాలకు పోగలుగుతాయని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా కాంట్రాక్టర్లు బాల్రెడ్డిని పనులు త్వరితగతిలో వేగవంతం జరపాలని మండల ఉపాధ్యక్షుడు దేరంగుల నరసింహ కోరారు.

## ఆర్ కె వై టీమ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ



శేరిలింగంపల్లి- ప్రజాపాలన/ ఆగస్ట్ 28 : పర్యావరణ. పరిరక్షణకై ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని బీజేపీ నేత, ఆర్ కె వై టీమ్ ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మియాపూర్ డివిజన్ లోని మక్తా లో ఆదివారం రోజు ఆర్.కె.వై.టీమ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి వ్యక్తి కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్, మల్లేష్, జాజెరావు శ్రీను, శివరాజ్, రాము, వినోద్, బాబు, రామకృష్ణ, నరేష్, శివ, శ్రీకాంత్, లక్ష్మణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి ఆలయంలో ఘనంగా అఖండ హరినామ సంకీర్తన మహోత్సవం



మేడిపల్లి, ఆగస్టు28 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతపూర్ డివిజన్ చిన్న చెరువు ఇందిరానగర్ సమీపంలో నెలకొన్న పాండురంగ స్వామి ఆలయంలో ఘనంగా అఖండ హరినామ సంకీర్తన (సప్తహ) మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మరాఠీల సంక్షేమానికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శుభస్ పటేల్ , పాండురంగ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, సూరం శంకర్, మరాఠీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



మందమర్రి, ఆగస్టు 28, ప్రజాపాలన:మందమర్రి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం లో... గౌరవ అధ్యక్షులుగా ముల్కల శంకర్, భావాండ్లపెల్లి శ్రీనివాస్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా1 ఎండి సలాముద్దీన్2 రహమత్ ఖాన్లి అధ్యక్షునిగా గజ్జెల రామ్ చందర్ ఉపాధ్యక్షులుగా 1 లింగాల వెంకటేష్ 2 తెల్ల విజయ్ 3తులసి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా గాండ్ల సంజీవ్ సంయుక్త కార్యదర్శి1 కడారి శ్రీధర్2 జాడి ముకుందం3 కున్సోత్ సంపత్ నాయక్ ప్రచార కార్యదర్శిగా 1 ఉప్పులేటి నరేష్ 2 కొక్కుల సారంగం 3 ఎస్ డి నజీర్ కోశాధికారిగా బూర్ల రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా1 కుమ్మరి రమేష్2 మర్రి దేవేందర్3 ఎండి హుస్సేన్4 చిలుక సంజీవ్5 కుర్ర శ్రీనివాస్6 పల్లె సమ్మయ్య కార్యాలయ కార్యదర్శిగాశ్రీ రామోజు సంతోష్ చారి ముఖ్య సలహాదారులుగా1 బొడ్డు మల్లేష్ 2 సకినాల శంకర్ 3 బొడ్డు రవి (వాల్మీకి)లను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు కొనసాతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా శ్రావణ మాసం మహాలక్ష్మీ పూజలు



జన్నారం, ఆగస్టు 28, ప్రజాపాలన: శ్రావణ మాసం ముంగింపు సందర్భంగా మండల కేంద్రంలోని మహాలక్ష్మి అలయంలో ఆదివారం ఘనంగా అమ్మవారి కి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పురోహితులు గుండి మోహన్ శర్మ, సత్తయ్య, గణేష్ లను శాలువా కప్పి సన్మానించారు. సువిశాలమైన అలయ ప్రాంగణంలో అలయ కమిటీ ఆద్వర్యంలో, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జక్కు సత్తయ్య, గుండ సుధాకర్, గుండ లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.


## మహాగణపతికి 60 అడుగుల కండువా, జంజెం సమర్పించనున్న ఖైరతాబాద్ పద్మశాలి సంఘం



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): ఖైరతాబాద్ లో కొలువుతీరిన శ్రీ పంచముఖ మహాలక్ష్మి గణపతికి ప్రతి ఏడాదిలాగే ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 60 జందెం, కదువ, గారిక మాలను అందించన్నారు. పార్వతీ తనయునికి సమర్పించనున్న పట్టు వస్త్రాలు జంధ్యం, కందువాలను పద్మశాలి సంఘం అధ్యక్షుడు కడారి శ్రీధర్, ఏలే స్వామి గుర్రం కొండయ్యలు ఆదివారం ప్రదర్శించారు. వేద మంత్రాలు, డప్పు వాయిద్యాల నడుమ పట్టు వస్త్రాలను స్వామివారి వద్దకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక గుర్రపు బగీలో పట్టు వస్త్రాలను ఊరేగింపుగా స్వామివారి చెంతకు తీసుకువస్తామని చెప్పారు. జంధ్యాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సమర్పిస్తారని చెప్పారు. 60 అడుగుల నూలు కండువాను మాజీ హెచ్ఎండిఏ కమిషనర్ చిరంజీవిలు, గారిక మాలను గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్ లు సమర్పిస్తారని చెప్పారు. పట్టు వస్త్రాలను సంఘం తరపున సమర్పిస్తామని తెలిపారు. నాగరికతకు బాటలు వేసిన పద్మశాలీలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణనాధుడికి ప్రతి ఏడాది ఇదే తరహా వస్త్రాలను అందించాలని నిర్ణయించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైభవోపేతంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## జై ఆంధ్రా - ముఖ్యమంత్రి పివి



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

"హాస్టల్ బాగా నడుపుతున్నవా!, పిల్లలు ఏమైనా అల్లరి చేస్తున్నరా!" అని అడిగాడు.

ఎలుగందుల విద్యార్థులు, ఎలుగందుల ఊరువారు ఎప్పుడూ ఏవో సమస్యలు సృష్టిస్తారని ఆయన దృష్టికి వచ్చినట్టు ఉంది. వెంకటయ్య వార్డెన్ భరించలేకనే అక్కడినుంచి చొప్పదండికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. నాకు ఆ విషయం కొద్దిరోజుల్లోనే అర్థమైంది.

"బాగానే ఉంది సార్" అని సంతకం పెట్టి పక్కన పెట్టిన ఫైల్‌ను తీసుకొని బుచ్చన్న సార్‌కు ఇచ్చాను. అప్పాయింట్‌మెంట్ కాగితాలు, స్కూల్ టీసీ, జిరాక్స్ తీసుకొని ఫైల్లో పెట్టాడు.

"ఇక ఇయాల్ల అందరికి దావతు ఇవ్వాలె" నువ్వు అన్నాడు బుచ్చన్న నవ్వుతూ.

ఆఫీసులో దావతు అంటే బ్రాందీషాపుకు వెళ్లి తాగుతూ, తింటూ, మజా చేయడం. నాక్కొంచెం కోపం వచ్చింది.

**మద్యం సర్కారు:**

"అసలు ఈ సారా, బ్రాందీ, విస్కీ, బార్ షాపులను మొత్తం బందు పెట్టాలి" అని అన్నాను.

"ఈ బ్రాందీ, సారా షాపులు బందు చేస్తే గవర్నమెంటే నడవదు, మనకు జీతాలు కూడా రావు" అని నవ్వుతూ అన్నాడు బుచ్చన్న. అప్పుడు మొదటిసారిగా ప్రభుత్వం ఎలా నడుపుతున్నదో తెలిసి ఆశ్చర్యమేసింది. "చీకటవుతున్నది. మళ్లా వచ్చినప్పుడు దావతు ఇస్తా, సైకిల్‌మీద వచ్చినా, మళ్లా సైకిల్‌మీదే ఎలుగందుల వెళ్లాలి" అంటూ వచ్చిన పని పూర్తి కావడంతో సెలవు తీసుకొని బయటపడ్డాను.

కిందికి దిగుతుంటే రోడ్డు మూలమీద గోడకు ఒరిగి నవ్వుతూ పలకరించాడు చందర్‌రావు. చందర్‌రావు జిల్లా కోర్టు వెనుక ఉన్న ప్రైవేటు భవనంలో కాలేజీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. జ్యోతి నగర్‌లో కిరాయికి ఉన్నాడు. ఎప్పుడూ కులాసాగా నవ్వుతూనే ఉంటాడు. డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేసి రిటైరయ్యాడు. చందర్‌రావు కాలేజీ విద్యార్థుల్లో విద్యార్థిలాగానే కనపడేవాడు.

"ఎటొచ్చినవ్" అంటూ పలకరించాడు. వచ్చిన పని చెప్పాను.

"ఆఫీసులో వాళ్ళు గిట్లనే అడుగుతరు, ఏదో చెప్పి బయట పడాలె, ఎప్పుడో ఒకసారి తప్ప, అడిగినప్పుడల్లా, అడిగినదాన్నల్లా ఇవ్వగూడదు" అంటూ హితబోధ చేశాడు. ఆఫీసుకు, కాలేజి హాస్టల్‌కు మధ్య కిలోమీటరు కూడా దూరం ఉండదు. కనుక ఆయన రెగ్యులర్‌గా అటూ ఇటూ తిరుగుతునే ఉంటాడు. అన్ని విషయాలు తెలుసుకుంటాడు. అప్పుడే కాస్త కుంటుతూ సాయన్న వార్డెన్ వచ్చాడు. సాయన్న వార్డెన్ కరీంనగర్ జిల్లా దవాఖానా నుండి చొప్పదండి లక్సెట్టిపేటకు వెళ్లే రూటులో సుభాష్‌నగర్‌లో ఉండే ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో సీనియర్ వార్డెన్‌గా పనిచేస్తున్నాడు.

"ఏం శ్రీరాములు!, కొత్త నౌకరి, కొత్త ఊరు, ఎలా ఉంది?" అంటూ నవ్వాడు సీనియర్ వార్డెన్ సాయన్న. సాయన్నది వరంగల్.

నేను జవాబుగా నవ్వి ఊరుకున్నాను.

"ఇక్కడుంటే ఎవరో ఒకరు బార్ షాపుకు పోదాం పదా అని వెంట పడతరు, పదా అట్లపోయి చాయ్ తాగుదం పదా" అని జ్యోతినగర్ వైపు దారి తీశాడు సాయన్న.

"మా హాస్టల్‌లో కూర్చుందామా? అన్నాడు చందర్‌రావు.

"ఎందుకు? మీ ఇంటికే పోదాం పద! మీ ఇంటికాడనే చాయ్ తాగుదాం పద" అన్నాడు సాయన్న.

"ఆc ఇంటికెందుకులే ఈ మూలమీద చాయ్ తాగుదాం, నేను చాయ్ తాగి కాలేజి హాస్టల్‌కు పోతా. శ్రీరాములు ఇటునుంచి జ్యోతినగర్ నుంచి మంకమ్మతోట మీదుగా మీదికెల్లి ఎలుగందుల పోతడు" అన్నాడు చందర్‌రావు.

"సరే పద" అన్నాడు సాయన్న.

అలా సాయన్న, చందర్‌రావు, నేను కలుస్తుంటే బీసీ హాస్టల్ వార్డెన్ జె. పోచయ్య కూడా మాతో కలిశాడు. చాయ్‌కు ఆర్డర్ ఇచ్చాడు చందర్‌రావు. కరీంనగర్ పక్కనే దురిసేడు ఉంటుంది. దురిసేడులో డినోటిఫైడ్ ట్రైబ్స్ హాస్టల్ నడిపే జనార్ధన్‌రావు కూడా అప్పుడప్పుడు ఇలా కలుస్తుండేవాడు. హాస్టల్ సమస్యల గురించి, అధికారుల ఇన్‌స్పెక్షన్ తీరుతెన్నుల గురించి వారి అనుభవాలు చెప్తుండేవారు. **(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## గణేష్ మండపం ఏర్పాటు కోసం పోలీస్ వారి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలి: మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి



మధిర ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీమండల పరిధి లోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి ఇలా కమిటీలు వేసుకోవాలిఆయా విగ్రహాల దగ్గర ఏది జరిగిన పూర్తి బాధ్యత వారిదే, గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలి, సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబందించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి.గ్రామాలలో వివిధ కూడళ్ల వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసువారికి తప్పనిసరిగా తెలియజేయాలి. సౌండ్ మైకులను ఏర్పాటు చేసుకోవడానికి పోలీసువారి అనుమతులు తప్పనిసరి. డీజే సౌండ్ లకు అనుమతి లేదు. గణేశ ఉత్సవాలు ఐయ్యేవరకు దేముడు పాటలే పెట్టాలి. మట్టి విగ్రహాల కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విధికి నాలుగు ఐదు కాకూండా అ విధికి ఒక్కటిగా పెట్టుకునేలా చూడాలి, గణేష్ మండపం దెగ్గర రాత్రిపూట కమిటీ నెంబర్ ఎవరో ఒకలు తప్పనిసరిగా అక్కడ వుండాలి. అదేవిధంగా గణేష్ మండపాల ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ కావడం, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. ఈ నేపథ్యంలో ముందస్తుగా ఆయా ప్రాంతాల్లో గణేష్ మండపాలులి ఏర్పాటు చేసేవారు. పోలీస్ వారికి తగు సమాచారం అందించి వారి నుండి అనుమతులు పొందిన తరువాతనే మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. తెలియజేసిన అన్ని అనుమతి పత్రాలను పోలీస్ స్టేషన్ నందు ఇచ్చి పోలీసుల అనుమతి తీసుకొని మీ కమిటీ పేరు నమోదు చేయించుకోవాలి.విగ్రహం యొక్క ఎత్తు కూడా తప్పనిసరిగా తెలిసి ఉండాలి.అలాగే మున్సిపాలిటీ మండల పరిధిలోని వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించాలనుకునే భక్తులు, సంఘాల వారు, కమిటీ సభ్యులకు,యువకులకు లింక్ ద్వారా ఎలా ఆన్లైన్ చెయ్యాలి అని కొన్ని సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను మున్సిపాలిటీ మండల ప్రజలు విజయవంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరుచున్నాము

## పెన్షన్ల మంజూరీలో మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతి జరగలేదు కమిషనర్ రమాదేవి



మధిర ఆగస్టు 28 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ ఆసరా పెన్షన్ లో ఎటువంటి అవినీతి జరగలేదని2021 ఆగస్టు నెలలో మీసేవ ద్వారా డైరెక్ట్ గా ఆన్లైన్ చేసుకున్న వారికి ప్రభుత్వం పెన్షన్లు మంజూరి చేసింది. 57 సంవత్సరాలు నిండిన వారికి ఇచ్చే పెన్షన్లలో మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేదు. సేర్ఫ్ ద్వారా పెన్షన్ల లబ్ధిదారులు ఎంపిక జరిగింది. అవినీతికి ఆస్కారం లేని మున్సిపాలిటీపై అసత్య ఆరోపణలు సరైనది కాదు. అర్హత ఉండి పెన్షన్ రాని వారు మీ సేవ ద్వారా అప్లై చేసుకోగలరు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన లిస్టును మేం పబ్లిష్ చేసాం. మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపాలిటీలో 57 సంవత్సరాల నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం అందించిన పెన్షన్ల విషయంలో అవినీతి జరిగిందని కొంతమంది ఆరోపిస్తున్నారని, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని కానీ మున్సిపాలిటీలో పెన్షన్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతి జరగలేదని మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ 57 సంవత్సరాలు నిండిన వారు కి పెన్షన్ ఇస్తామని చెప్పటంతో 2021 ఆగస్టు నెల నుండి అర్హత ఉన్నవారు డైరెక్టుగా మీ సేవ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులన్నీ సర్ఫ్ డిపార్ట్మెంట్కు వెళ్లి వాళ్లు పరిశీలించి తర్వాత లబ్ధిదారుల లిస్టులను ఖమ్మం డిఆర్డిఏ ఆఫీసుకు రావడం జరిగిందని అక్కడనుండి మున్సిపాలిటీలకు పంపించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ లిస్టు ఆధారంగా మున్సిపాలిటీలో 22 వార్డులలో వార్డుకు ఇద్దరు చొప్పున అసరా కార్డులను పంపణీ చేయటం జరిగిందని తెలిపారు. అంతే తప్ప ఈ పెన్షన్ల వ్యవహారంలో ఎక్కడ మున్సిపాలిటీ జోక్యం లేదని అనవసరంగా అసత్య ప్రచారాలు చేయవద్దని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తోటి మున్సిపాలిటీలతోపాటు మధిర మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ ఇలాంటి ఆరోపణలు చేయటం సరైన పద్ధతి కాదని దయచేసి ఆరోపణలు చేసేవారు వాస్తవాలు తెలుసుకొని చేస్తే మంచిదని సూచించారు. మీరు ఎలాంటి వార్తలు రాసేముందు అయినా మా వివరణ తీసుకొని రాయాలని మా వివరణ లేకుండా సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయొద్దని కోరారు.

## ఆరుట్ల చెర్వు కట్టపై బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టాలి





ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ రుట్ల చెర్వు కట్ట లాస్ట్ నుండి ప్రభుత్వ దవాఖాన వరకు బీటీ రోడ్డు మరమ్మతుల కోసం.ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని స్థానిక ప్రజా ప్రతినిధులలతో కలిసి శిలా పాలకం ప్రారంభించటం జరిగింది శిలా పాలకం ప్రారంభించి 5 నెలలు గడుస్తున్నా రోడ్డు మరమ్మతు పనులు మొదలు పెట్టలేదు రోడ్డు పనులు మొదలు పెడుతున్నాము అని చెప్పు కోవటానికి రోడ్డు ప్రక్క నుండి గుంతలు తీసి కంకర పోశారు తప్ప ఇంకా ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు అన్నారు గుంతలు తీసి కంకర పోసేటప్పుడు ఫొటోలకు పోజులు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు రోడ్డు పనుల గురించి పట్టించుకోరా చెర్వు కట్టపై రోడ్డు మొత్తం దెబ్బ తిని గుంతలుపడి రోడ్డుమొత్తం ప్రమాదకరంగా మారడంతో వాహన దారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చెర్వు కట్టపైన ఏదైనా వాహనం అదుపు తప్పింది అంటే ఒక పక్కా చెర్వు ఇంకో పక్క పెద్ద లోయ ద్విచక్ర వాహన దారులు మాత్రం రాత్రి అయింది అంటే ఎక్కడ పడి పోతామో అని ఆందోళన చెందుతున్నారు శిలా పాలకం ప్రారంభించి 5నెలలు దాటినా ఎందుకు రోడ్డు మరమ్మతులు చేయటం లేదు అధికారుల నిర్లక్ష్యమ కంట్రాక్ట్ నిర్లక్ష్యమ అర్థం కావటం లేక పేరుకు మాత్రం రోడ్డు వెయిస్తున్నాం నిధులు మంజూరు చేసాం అని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గొప్పలు చెప్పటం తప్ప చేసింది ఏమీలేదు అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అరుట్ల చెర్వు కట్టపై వెంటనే బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టేలా చర్యల తీసుకొని రోడ్డు పనులు మొదలు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం .

## సంక్షేమంలో దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



జగిత్యాల, ఆగస్టు 28 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ 6, 7, 8, 9 వార్డుల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన 191 ఆసరా పెన్షన్ కార్డ్ లను పట్టణ వికెబి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు అందజేసి అనంతరం వార్డులకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు, 13 మంది ఆడబిడ్డలకు 13 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంలో దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ అని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కమిషనర్ స్వరూప రాణి, జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ లు కోలగాని ప్రేమలత సత్యం, రేణుక మొగిలి, మల్లవ్వ తిరుమలయ్య, శ్రీలత రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, రామాలయం ఛైర్మెన్ నరేష్, నాయకులు సమిండ్లశ్రీనివాస్, జేడి, అరుముల్ల పవన్, లచ్చన్న, నీలి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ భూమా గౌడ్, ఆవారి గంగాధర్, కార్మిక విభాగం శెట్టి శ్రీనివాస్, కూతురు శేకర్, రాష్ట్ర కౌన్సిలర్ ఫోరం ఉప అధ్యక్షులు బోడ్ల జగదీష్, కౌన్సిలర్ లు కుసరి అనిల్, అవారి శివ కేసరి బాబు, పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, కోరే గంగ మల్లు, చుక్క నవీన్, తోట మల్లికార్జున్, కో ఆప్షన్ లు శ్రీనివాస్, వజ్రమ్మ అంజా గౌడ్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి(వి హెచ్ పి ఏస్) ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం అగస్ట తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :ఆదివారం రోజున ఇబ్రాహింపట్నం పట్టణ కేంద్రములో మండల అధ్యక్షులు గువ్వల యాదయ్య అద్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి హెచ్ పి ఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొని మాట్లాడుతూ 2007 అగస్టు 28న మందక్రిష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడింది. వి హెచ్ పి ఏస్ ఎర్పడ్డ తరువాత వికలాంగులకు గుర్తింపు,గౌరవ పెరిగిందని తెలిపారు. వికలాంగుల పింఛన్ రూ 200 నుండి 3016 తీసుకుంటున్నామంటే మందక్రిష్ణ మాదిగ,వి హెచ్ పి ఏస్ పోరాట పలితమే తెలిపారు వికలాంగుల సమస్యలపై నిరంతరంగా పోరాడుతున్న ఏకైక సంఘం వి హెచ్ పి ఏస్ నే అని తెలిపారు. అదేవిధంగా వికలాంగులకు మండల కేంద్రములో 50 లక్షల నిదులతో వికలాంగుల సమావేశ హాల్,మరియు ప్రతి గ్రామములో వికలాంగుల భవనాలకు 10లక్షల నిదులతో నిర్మిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమములో వి హెచ్ పి ఏస్ జిల్లా నాయకులు యాచారం జంగయ్య,వరికుప్పల వెంకటేష్, యాచారం సత్యానారయణ,కందుకూరి నాగరాజు, బోజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టి ఆర్ నగర్ లో బస్తీ దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి



జగిత్యాల, ఆగస్టు 28 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ టి ఆర్ నగర్ లో బస్తీ దవాఖాన ను ప్రారంభించి అనంతరం వార్డుకు చెందిన 99 మంది లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ లు, ముగ్గురు ఆడబిడ్డలకు షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్ అందజేసినారు. ఆనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి అల్పాహారం చేసిననారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా, డిఎంహెచ్ఓ శ్రీదర్, కమిషనర్ స్వరూప రాణి, డి ఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, నాయకులు, వైద్య అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



మేడిపల్లి, ఆగస్టు28 (ప్రజాపాలన ప్రతినిధి) :మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ నగర్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉప్పల్ గణేష్ నగర్లోని చైతన్య భారతి హైస్కూల్లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. ఈ మెగ వైద్య శిబిరంలో వందలాది మంది వృద్ధులు, స్త్రీలు, చిన్నా పిల్లలు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో రానున్న రోజుల్లో 10 వేల మంది వృద్ధులకు కంటి ఆపరేషన్లు, 10 వేల మంది విద్యార్థులకు, 10 వేల మంది మహిళలకు చేయూత అందించేందుకు మధుర చారిటబుల్ ట్రస్ట్ సిద్దంగా ఉంటుందని ఈ సందర్బంగా రాగిడి లక్ష్మారెడ్డి సభ ముఖంగా తెలియ జేశారు. అలాగే కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి, అభినవ్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి సిబ్బందికి మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మదర్ వలి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వంజరి సంతోష్, ఉప్పల్ ఓబీసీ చైర్మన్ పుప్పాల వెంకటేష్,శ్రీధర్ గుప్తా, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి,శ్యామ్, సంజయ్ జైన్, మాలునాయక్ ఎమ్స్ చైర్మన్ షబ్బీర్,వినయ్,భానుగౌడ్,చర్చి కాలనీ రాజు,శాంతి యాదవ్, నారా మహేష్ బాబు, బొల్లు వెంకటరెడ్డి, ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ సురేందర్ రెడ్డి, సుదర్శన్, మధుసూదన్ రెడ్డి,నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టార్ హీరో ముందుగా ఎవర్ని బరిలోకి దించుతారో!



విక్టరీ వెంకటేష్ సోలో సక్సెస్ అందుకుని చాలా కాలమవుతోంది. కొన్నాళ్లగా మల్టీస్టారర్ చిత్రాలే చేస్తున్నారు. సేఫ్ జోన్ గా కాంబినేషన్ స్టోరీ చూసుకుని తెలివిగా సినిమాలు చేస్తున్నారు. బాడీ గార్డ్ తర్వాత వెంకీ చేసిన సినిమాలు దాదాపు అన్ని కాంబినేషన్ లోనే ఎక్కువగా ఉన్నాయి. ఒకటి రెండు సోలో చిత్రాలు చేసిన అవేవి బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేదు. కొన్ని ఓటీటీలో నేరుగా రిలీజ్ అవ్వడం తో బాక్సాఫీస్ వద్ద సౌండింగ్ మిస్ అయింది. మొత్తంగా వెంకీ బాక్సాఫీస్ ని సోలో గా షేక్ చేసి చాలా కాలమే అవుతుంది. ఈ నేపథ్యంలో వెంకీ సోలో సినిమాకి రెడీ అవుతున్నారా? స్ట్రెయిట్ తెలుగు సినిమా చేయడానికి కసరత్తులు ముమ్మరం చేస్తున్నారా? అంటే అవుననే వినిపిస్తుంది. ఇప్పటికే యంగ్ మేకర్స్ తరుణ్ భాస్కర్.. అనుదీప్ కె.వి వెంకీ కథలు చెప్పి రెడీ గా ఉన్నారు.రెండు కథలపైనా వెంకీ పాజిటివ్ గానే ఉన్నారు. రీసెంట్ గా శివ నిర్వాణ కూడా వెంకీకి కథ వినిపించారుట. స్క్రిప్ట్ నచ్చడంతో చేద్దామని ప్రామిస్ చేసారుట. ఈ నేపథ్యంలో ముగ్గురు దర్శకుల మధ్య త్రిముఖ పోరు మొదలైనట్లు కనిపిస్తుంది. వెంకీ ముందుగా ఎవరికి ఛాన్స్ ఇస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆర్డర్ ప్రకారం చూస్తే తరుణ్ భాస్కర్ చాలా కాలం క్రితమే కథ చెప్పి వెయిట్ చేస్తున్నారు. ఆ లెక్కలో ఆయనతోనే ముందుగా చేయాలి. అటుపై అనుదీప్ కెవి..ఆ తర్వాత శివతో చేయాల్సి ఉంటుంది.కానీ వెంకీ సోలో సినిమా కాబట్టి ఈ ఆర్డర్ ఛేంజ్ అయ్యే అవకాశం ఉంది. తరుణ్ భాస్కర్ ఇప్పుడు సక్సెస్ ల్లో లేడు. నటుడిగా..దర్శకుడిగా రెండు పడవల ప్రయాణం చేస్తున్నాడు. ఆ రకంగా తరుణ్ తో ఎప్పుడైనా సినిమా చేయడానికి ఛాన్స్ ఉంది. ఇక అనుదీప్ ఇప్పుడిప్పుడే బిజీ అవుతున్నాడు. %--%జాతిరత్నాలు%--% తో తన కామెడీ టైమింగ్ కి అంతా ఫిదా అయ్యారు.ఈ నేపథ్యంలో వెంకటేష్ కామెడీ టైమింగ్ ని మ్యాచ్ చేస్తూ వినోదాత్మకమైన కథని తీసే అవకాశం ఉంది. ఆ కాంబినేషన్ ఫెయిలవ్వడానికి ఛాన్సెస్ చాలా తక్కువని చెప్పొచ్చు. ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉంటాయి. ఇక శివ నిర్వాణ వెంకీతో సినిమా అంటే? శివ జానర్ మార్చాల్సిందే. ఇంత వరకూ అతను లవ్ స్టోరీలే చేసాడు. టక్ జగదీష తో జానర్ మార్చినా వర్కౌట్ అవ్వలేదు. ఈనేపథ్యంలో వెంకీ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని డిఫరెంట్ అటెంప్ట్ చేయాల్సి ఉంటుంది. మరి వెంకటేష్ ఈ ముగ్గురిలో ముందుగా ఎవరికి అవకాశం కల్పిస్తారో చూడాలి.

# ఇంట్రెస్టింగ్ సీక్వెల్ వాయిదాకు కారణం ఇదేనా?

తమిళంలో తెరకెక్కి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న పిసాచు ను తెలుగు లో పిసాచి అనే టైటిల్ తో డబ్బింగ్ చేసి విడుదల చేసిన విషయం తెల్సిందే. తమిళంతో పాటు తెలుగు లో కూడా విజయాన్ని సొంతం చేసుకుంది. సూపర్ హిట్ హర్రర్ థ్రిల్లర్ సినిమాకు సీక్వెల్ రూపొందింది. మిస్కిన్ దర్శకత్వంలో రూపొందిన సీక్వెల్ విడుదలకు సిద్ధం అయ్యింది.నిన్న మొన్నటి వరకు సినిమాను ఆగస్టు 31 న విడుదల చేయబోతున్నట్లుగా చెబుతూ వచ్చారు. తీరా విడుదల తేదీ దగ్గరకు వచ్చిన నేపథ్యంలో సినిమా ను వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. పిసాచు 2 సినిమా కి సెన్సార్ కార్యక్రమాలు తాజాగా జరిగాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమా కు ఏ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందట. చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయం లో సంతృప్తిగా లేకపోవడంతో సినిమా వాయిదా వేశారు.సినిమా లో చిన్న చిన్న మార్పులు చేయడం ద్వారా కనీసం యూ/ఎ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మొదట సెన్సార్ కోసం రీ అపీల్ చేయాలని భావిస్తున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కు ఎక్కువగా చేరువ అవ్వాలి అంటే యూ/ఏ కావాల్సి ఉంటుంది. అందుకే ఈ సినిమా సెన్సార్ ను మళ్లీ చేయించి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశ్యంతోనే వాయిదా వేశారు అంటున్నారు.ప్రముఖ సింగర్ కమ్ హీరోయిన్ అయిన ఆండ్రియా ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా లో తమిళ స్టార్ నటుడు విజయ్ సేతుపతి కీలకమైన గెస్ట్ రోల్ లో కనిపించబోతున్న నేపథ్యంలో తమిళంతో పాటు తెలుగు లో కూడా మంచి క్రేజ్ ఉంది. తప్పకుండా ఈ సినిమా అక్కడ ఇక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనుకుంటూ ఉండగా వాయిదా పడటంతో నిరాశ వ్యక్తం అవుతోంది.సినిమా కు ఉన్న బజ్ నేపథ్యంలో భారీ ఎత్తున ప్రమోషన్ చేసి తెలుగు రాష్ట్రాల్లో మరియు తమిళనాడులో అత్యధిక థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

# కొత్త వాళ్లలో వీళ్లిద్దరూ డిఫరెంట్ గురూ!





ట్యాలెంట్ ఉంటే ఇండస్ట్రీ నెత్తిన పెట్టుకుంటుంది. గడిచిన ఐదేళ్ల కాలంలో చాలా మంది కొత్త మేకర్స్ సక్సెస్ అయ్యారు. వారంతా ఇప్పుడిప్పుడే స్టార్ హీరోలకి ప్రమోట్ అవుతున్నారు. టైర్-2 హీరోలతో సినిమాలు చేసి సక్సెస్ అయిన వాళ్లంతా స్టార్ హీరోలు టార్గెట్ గా కథలు సిద్ధం చేస్తున్నారు. ఒక్క సక్సెస్ తోనే %బింబిసార దర్శకుడు విశిష్ట పై స్టార్ హీరోల దృష్టి పడిందంటే? సన్నివేశం ఎంతగా మారిందో అద్దం పడుతుంది.అయితే ఇంత వరకూ ఎంత మంది దర్శకులొచ్చినా.. టాలీవుడ్ లో ఆ ఇద్దరు మాత్రం సమ్ థింగ్ స్పెషల్ గా కనిపిస్తున్నారు. వాళ్లే అనుదీప్ కె.వి..విమల్ కృష్ణ. జాతిరత్నాలు సక్సెస్ తో అనుదీప్ పేరు పరిశ్రమలో మారుమ్రోగిపోయింది. డిఫరెంట్ కామెడీ జానర్ ని ట్రై చేసి సక్సెస్ అయిన దర్శకుడితను. స్క్రిప్ట్ దశలోనే అతను సగం సక్సెస్ అయ్యాడు.ఆ స్క్రిప్ట్ పాత్రలకు నవీన్ ..రాహుల్ .. ప్రియదర్శి లాంటి నటులు ప్రాణం పోసారు. ఇలా ఈ రెండు పనుల్లో ఎలాంటి లోపం లేదు కాబట్టే జాతి రత్నాలు అంత పెద్ద సక్సెస్ అయింది. అనుదీప్ లో ఆ ప్రతిభను గుర్తించిన కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ వెంటనే అతనితో ప్రిన్స్ అనే సినిమా చేయడం మొదలు పెట్టాడు. ప్రతిభావంతుల్ని వెతికి పట్టుకోవడంలో కోలీవుడ్ హీరోలు ఎప్పుడూ ముందుంటారని మరోసారి రుజువైంది.ఇక డీజే టిల్లు సక్సెస్ తో యంగ్ మేకర్ విమల్ కృష్ణ పేరు అంతే మారుమ్రోగింది. ఇది డిఫరెంట్ కామెడీ జానర్ చిత్రంగా ప్రేక్షకుల్ని మెప్పించింది. అంతకు ముందు నరుడి బ్రతుకు నటన అనే సినిమా చేసాడు. కానీ ఆ సినిమా పెద్దగా సక్సెస్ అవ్వలేదు. డీజే టిల్లుతో అన్నింటిని బ్యాలెన్స్ చేసాడు. ఇద్దరి దర్శకుల్లో కామన్ గా కనిపించేది ట్రెండీ కామెడీని హైలైట్ చేయడమే.అదే వీళ్లలో యూనిక్ క్వాలిటీగా చెప్పొచ్చు. నేడు ఇద్దరి పేర్లు టాలీవుడ్ లో మారుమ్రోగుతున్నాయంటే కారణం అదే. సీనియర్ దర్శకుల్ని సైతం మెప్పించిన నవ తరం ప్రతిభావంతులు. సాధారణంగా సీనియర్ మేకర్స్ యంగ్ మేకర్స్ సినిమాలు చూడటం అన్నది చాలా రేర్. బ్లాక్ బస్టర్స్ అయితే తప్ప చూసే పరిస్థితి ఉండదు.కానీ విమల్..అనుదీప్ విషయంలో వాళ్లంతా ఎంతో రియలైజేషన్ సైతం చూపిస్తున్నారు. తాము చేయలేనదిని.. తీయలేకపోతున్నాది ఆ యంగ్ మేకర్స్ ఇద్దరు చేస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ఈ ఐదేళ్లలో చాలా మంది కొత్త వాళు సక్సెస్ అయ్యారు. కానీ వీళ్లిద్దరు గురించి సీనియర్స్ ప్రత్యేకంగా మాట్లాడుతున్నారంటే? సమ్ థింగ్ స్పెషల్ గానే ఫోకస్ అవుతున్నారని చెప్పొచ్చు. వీళ్లిద్దరు గొప్ప హైట్స్ కి చేరతారనడానికి ఇంతకన్నా సూచిక ఇంకేముంటుంది.

# ఎవరు ఆపుతారో ఇప్పుడు రమ్మనండి!



యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్ధ్ నటించిన లేటెస్ట్ సూపర్ నేచురల్ మిస్టిక్ థ్రిల్లర్ 'కార్తికేయ 2'. చందూ మొండేటి డైరెక్ట్ చేసిన ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ లపై అభిషేక్ అగర్వాల్ టి.జి. విశ్వప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీ ఆగస్టు 13న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో విడుదలై సంచలనాలు సృష్టిస్తోంది.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెలుగు సినిమాల్లో బాహుబలి పుష్ప ఆర్ఆర్ఆర్ సినిమాలు దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ సంచలనాలు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు 'కార్తికేయ2' కు కూడా అదే స్థాయిలో ఆదరణ లభిస్తుండటం విశేషం. ఉత్తరాదిలో చాలా తక్కువ థియేటర్లలో విడుదలైన ఈ మూవీ కేవలం మౌత్ టాక్ తో ఇప్పుడు ఏకంగా 1000 థియేటర్లకు మించి ప్రదర్శింపబడుతూ దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.కృష్ణ తత్వాన్ని ప్రబోధించే కథాంశంతో తెరకెక్కిన సినిమా కావడంతో ఈ చిత్రానికి ఉత్తరాది ప్రేక్షకులు కూడా బ్రహ్మరథం పడుతున్నారు. సినిమా రెండు దఫాలుగా రిలీజ్ వాయిదా పడి చివరికి ఆగస్టు 13న విడుదలైంది. ప్రస్తుతం ఊహించని స్థాయిలో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరింది. హిందీ బెల్ట్ లో ఈ మూవీ సాధిస్తున్న వసూళ్లని చూసి బాలీవుడ్ వర్గాలతో పాటు ట్రేడ్ పండితులు విస్తూ పోతున్నారు. ఒక చిన్న హీరో సినిమా ఈ స్థాయిలో నార్త్ లో వసూళ్ల సునామీని సృష్టించడం ఇదే ప్రథమం కావడంతో నిఖిల్ పేరు ప్రస్తుతం దేశ మంతటా మారుమోగుతోంది.ఈ నేపథ్యంలో కర్నూల్ లో చిత్ర బృందం గ్రాండ్ సక్సెస్ ఈవెంట్ ని నిర్వహించింది. ఈ సందర్భంగా నటి తులసి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. ఒక తల్లి మాత్రమే ఇంతటి ఆప్యాయతను సంపాదించుకోగలదేమో. దేశం మొత్తం చందూ మొండేటి గురించి మాట్లాడుకుంటోంది. చిన్న సినిమాగా విడుదలైన 'కార్తికేయ 2' గురించి మాట్లాడుకుంటోంది. ఆస్ట్రేలియా నుంచి నాకు ఒక కాల్ వచ్చింది. చందూ మొండేటి డైరెక్టరా? లేక లెక్చరరా? అని అడిగారు. ఏమో నాకూ తెలియదు అడిగి తెలుసుకుంటాను అని అన్నాను.ంటే చందూ మొండేటి ఈ మూవీని అంత డీటైలింగ్ అందరికీ అర్థమయ్యేలా తీశారు. భాషలు ఎలా వున్నాయో.. మా సినిమా కూడా అంతే. అర్థమయ్యేలా చెప్పడమే 'కార్తికేయ 2' చిత్రం. తల్లిని ఎంత ప్రేమగా చూసుకోవాలో చూపించాడు. కృష్ణుడు కూడా ఓ మనిషే.. తల్లిని ప్రేమించేవాడు. తరువాత అన్నీ నేర్చుకున్నాడు. జనాలకు వదిలేశాడు. మీరంతా కేడా కృష్ణుడిలానే కనిపిస్తున్నారు. మీకు ఆభరణాలు కిరీటాలు అవసరం లేదు. జస్ట్ మంచిగా ఉంటూ ఫోకస్ట్ గా ఉండాలంతే. అప్పుడు మీరు కూడా కార్తికేయలు అవుతారన్నదే ఈ చిత్రం.ఈ సినిమాకు ఇద్దరు తండ్రులు. నిర్మాతలు అభిషేక్ అగర్వాల్ విశ్వప్రసాద్. తండ్రి పేరంటే అందరూ వెతుకుతారు ఇప్పుడు అలా అయింది. అందరూ ఇది చిన్న చిత్రమని అనుకున్నారు. మమ్మల్ని మరీ అంత చిన్నవాళ్లమని అంచనా వేయకండి.. చిట్టి ఎలుకే కదా? అని అనుకుంటే ... అది రంధ్రం చేస్తుంది. అలా మా లిటిల్ బాయ్ కార్తికేయ.. మేం చిన్నవాళ్లమే కావచ్చు.. కానీ ప్రపంచం మాత్రం మమ్మల్ని ఎంతో ఎత్తులో నిలబెట్టింది. మీ ప్రేమ ఆప్యాయతలే కార్తికేయ 2. వంద కోట్ల డబ్బు కాదు. మీ ప్రేమ దొరకడం ముఖ్యం.. ఎవరు ఆపుతారో ఇప్పుడు రమ్మనండి!.. చూసుకుందాం.. అంటూ నటి తులసి ఎమోషనల్ కావడం ఆసక్తికరంగా మారింది.


MASTER KEY TV CHANNEL
(Ambedkar tv)
(Sneha Group)
ప్రజాపాలన
Sneha TV NEWS IS RIGHT

ప్రత్యేక ఆహ్వానం

విషయం : తేదీ 29.08.2022 సభలో మీరు మా ఆత్మీయ అతిథులుగా రావాలని విజ్ఞప్తి

తేదీ : 29-08-2022 సోమవారం రోజు మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో పెద్ద సభ జరుగుతుంది .ఈ సభకు కేంద్ర మంత్రి శ్రీ రామదాసు అతవాలే గారు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు .వారి చేతుల మీదుగా మాస్టర్ కీ టీవీ ఛానల్ ( అంబేడ్కర్ టీవీ ) షేర్స్ విడుదల చేయబోతున్నారు. మన రాష్ట్రంలోని అభ్యుదయ , లౌకిక, ప్రజాతంత్ర, బహుజన శక్తులు వ్యక్తులు హాజరవుతున్నారు. ఎస్సి , ఎస్టీ , బీసీ మైనార్టీ , అభ్యుదయ వాదులు , కార్మిక ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యమకారులు ఎందరో ఈ సభకు హాజరవుతున్నారు . మీరు కూడా మా ఆత్మీయ అతిథులుగా హాజరై వేదికపై ఆసీనులై ఉండాలని కోరుతున్నాం .

Ambedkar Tv Shares Release on the eve of
SNEHA TV, MASTER KEY TV & PRAJAPALANA
Anniversary

Venue: Kala Nilayam,
Sundaraiah Vignana Kendram, Baghlingampalli, Hyderabad
Date: 29 th August 2022 Time: 2 PM Onwards

CHIEF GUEST
Sri Ramdas Athawale
Honble Minister of State for Social Justice and Empowerment Govt of India

Key Note Address
DR .J.B. RAJU, IIS-vrs, Managing Director
DR. K. SIVA BHAGYARAO IRS-vrs, Founder & Chairman of Sneha Group
DR. AREPALLI RAJENDAR, Director Co-ordination Ambedkar Tv

Guest of Honor
DR. M.Venkataswami, National Vice President RPI
P.Siva Nageshwararao, National Council member, Conviner RPI AP & TS.
Sri E.Bheema Rao, State President TS, RLJP

Special Guest
. Sri M.LAGHUMAIAH, President, Sneha Club Karnataka State

Special Invities
Smt. Gaddam Jhansi, Dalita Strishakti
Smt. D. Aruna, President DICCI T.S
Sri Skylab Babu, KVPS
Sri B. Ravi Kiran BJR SOCIETY
Sri Prabhakar BICCI
Smt. Hajamma, Social Activist
Dr.B.Ramesh, President,Medical JAC,TS
· Sri Raja Shekar, NIMS- SC,ST Association
. Sri Nalla Babu TASSE
· Sri Waheed, KNS
· Sri Prasad TICCI president
. Sri Rajkumar MICCI
· Sri D.Ramesh, DS SNPWA BSNL
· Smt Shashesri, Women Welfare Ass. Convener

· Sri Parandhamulu, BSI-TS
· Dr. Rajeswar Rao, President SCCL S.C.ST
· Sri Prabhakar, President BHEL SC Employees
· Miss. Rosy, Founder Sankalp Foundation,
· Sri Ganta Mallesh, President TS Rastreeya Dalitha Sena
· Sri Rajender, Medical Employees President Telangana
· Sri Vankudothu Saida ,President SC,ST Employees
·Dr.Ram Singh,M.S.General Secretary of Doctors Ass.
· Sri N.Srinivas Yadav, Advocate,State Co-ordinator,PARS
· Sri P.V.Ramana, Advocate, National President ST Ass.
. Sri Vashapaka Narsimha,TS Dalitha karmika sangam State working president
· Sri Avilaiah, General Secretary, TS Ambedkar yuvajana Sangam
· Sri K.Srinivasarao, Confederation of SC,ST Association
· Smt Reddy Malkparvathi, Telangana mahila vibhgam Dalitasena
· Sri K.D.Ramesh, All India Grameena Bank, SC, ST Association
· Sri Kongala prajyotha kumar, State President, Vote Awareness JAC
· Smt Bellam Madhavi, Founder Savithri Bhai Women Welfare Org.
· Sri Botla Abbaiah, Working President, Pedala Abhivruddi Samithi
. Smt Rama Laxmi, President of Telangana Nurses Association
· Sri Radha Krishna, President of AG Office SC,ST Emp. Ass.
· Sri Ramesh Medi M.E ADE/ TSSPDCL,TS State Electricity SC&ST Emp.
· Sri Prem Kumar, President Ambedkar Open School EM,
· Sri Nagarjuna, President,HYD,HCU SC,ST Welfare
· Sri Prakash Rathod, Vice President SC, ST Welfare Association
· Smt. T.Mastani Usha Rani,Vice Chairperson,Jan Sikshan Samsthan

మన దేశంలో మీడియా వ్యవస్థలన్నీ ఒక కులానికో, ఒక పార్టీకో ,చెందినవి, వారే ఆయా రాష్ట్రాలను పరిపాలిస్తున్నారు. 85% ఉన్న బహుజనుల సమస్యలను వార్తలను వారు గాలి కొదిలేస్తున్నారు. ఈ స్థితిలో డాక్టర్ కే.శివ భాగ్యారావు,ఐ.ఆర్.ఎస్ తన ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి అంబేడ్కర్ ఆశయాలను అమలు పరచే నేపథ్యంలో 2001 నుంచి పేబ్యాక్ టు సొసైటీ అనే కాన్సెప్ట్ తో మొదలై స్నేహ టీవీ , మాస్టర్ కీ టీవీ ( అంబేడ్కర్ టీవీ ) ప్రజాపాలన పత్రికలను స్థాపించటం జరిగింది.

పూలే అంబేడ్కర్ ఆశయంతో నడిచే ఈ ఛానల్ దేశంలోనే మొట్ట మొదటి సారిగా మీడియా గుత్తాధిపత్యానికి చరమ గీతం పాడుతుంది. AP తెలంగాణలో ఉన్న 294 నియోజక వర్గాలలో 294 వ్యక్తులను /సమూహాలను ఓనర్ గా నియమిస్తున్నాం, అంబేడ్కర్ పూలే. బుద్ధిస్టు ,బీసీ,ఎస్సీ ఎస్టీ ,మైనారిటీ బహుజనలు ఒకొక్క నియోజక వర్గానికి యజమానులుగా చేరవచ్చును.

అంబేడ్కర్ టీవీ ఛానల్ దేశంలోనే ఒక ప్రత్యేక ఛానల్. ఎందుకంటే ఈ ఛానల్ లో టీవీ స్క్రీన్ మీద ప్రతి రోజు 24/7 బుద్ధుడు , పూలే , అంబేడ్కర్ ఫోటోలతో కూడిన లోగో కనిపిస్తుంది. ఇది బహుజనులందరికి ఒక స్ఫూర్తి నింపుతుంది . ఆ మహానుభావుల ఆశయాలు,లక్ష్యాలు కళ్ళ ముందు కదలాడుతూ కర్తవ్య బోధన చేస్తుంది, బహుజన సమస్యలను టెలికాస్ట్ చేస్తుంది.

ప్రతేక్య విజ్ఞప్తి : మీతో పాటు మీ స్నేహితులను ,అభిమానులను వీలైనంత ఎక్కువ మందిని ఈ సభకు హాజరైయ్యే విధంగా ప్రయత్నించగలరు.

జై పూలే జై భీం జై భారత్

శ్రీ ఎన్.కోటేశ్వరరావు, డిప్యూటీ చైర్మన్ ATV
డా జి.సీతామహాలక్ష్మి, డిప్యూటీ చైర్మన్ ATV
శ్రీ బి.భిక్షమయ్య, డిప్యూటీ చైర్మన్ ATV
శ్రీ గురజాల శ్రీనివాస్, డిప్యూటీ చైర్మన్ ATV

CORPORATE OFFICE : # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad-500 004
E-Mail:masterkeytv90@gmail.com / Website : www.mastrerkeytv.in / Tel: 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989